
Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
సంపుటి : 01 సంచిక : 97 హైదరాబాద్ మంగళవారం 5 - 12 - 2023 పేజీలు : 08 వెల : 04






## తెలంగాణలో మూడో శాసనసభ ఏర్పాటు

### గవర్నర్ తమిళిసైని కలిసిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



2 లో..

## సీఎం అభ్యర్థి ఎంపిక అధిష్టానానికే

### సీఎల్పీ సమావేశం ఏక వ్యాఖ్య తీర్మానం

తెలంగాణ వీణ, హైదరాబాద్ : సీఎం అభ్యర్థిని ఎంపిక చేసేకుందుకు గాను ఏర్పాటు చేసిన కాంగ్రెస్ శాసనసభా పక్ష సీఎల్పీ సమావేశం ముగిసింది. పార్టీ పరిశీలకులు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, జార్జ్, దీపా దాస్ మున్షి, అజయ్, మురళీధరన్, ఇంచార్జ్ మాణిక్ రావ్ ఠాక్రే తదితరులు హాజర య్యారు. ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎంపిక చేసే బాధ్యతను హైకమాండ్ కే అప్పగిస్తూ టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి సమావేశంలో ఏక వాక్య తీర్మానం చేశారు. తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్, మల్లు భట్టి విక్రమార్క, కొండా సురేఖ, ప్రేమ్ సాగర్, శ్రీధర్ బాబు తదితరులు తీర్మానాన్ని బలపరి చారు. ఈ తీర్మానాన్ని ఏఐసీసీ పరిశీలకులైన కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, పార్టీ రాష్ట్ర చీఫ్ మాణిక్ రావ్ ఠాక్రే తదిత రులు హైకమాండ్ కు పంపారు. సీఎల్పీ నేత ఎంపికను పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేకు అప్పజెప్పారు.

## జాతీయ రాజకీయాల్లోకి కేసీఆర్



తెలంగాణ వీణ, న్యూఢల్లీ :వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కేసీఆర్ బరిలో ఉంటారని తెలుస్తోంది. అసెం బ్లీకి వెళ్లడం కన్నా పార్లమెంట్‌కు వెళ్లడమే మేలని.. అదే ఈ ఉద్యమనేతకు, సీఎంగా చేసిన కేసీఆర్ గౌరవంగా భావిస్తున్నట్లు సమాచారం. తెలంగాణలో కొత్త ప్రభుత్వం కొలువు దీరిన తర్వాత బీఆర్ఎస్‌కు విచిత్ర పరిస్థితి ఎదురు కానుందా అంటే అవుననే అంటున్నారు విశ్లేష కులు. ఎన్నికల్లో కాంగ్రెస్ మ్యాజిక్ ఫిగర్‌ను దాటి సీట?లను గెలిచింది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌లో సీఎం అభ్యర్థిపై చర్చ మొదలైంది. రాత్రికి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే.శివకుమార్ కీలక సమావేశం మిగతా 2లో..



## కాంగ్రెస్‌తో టచ్‌లోకి నలుగురు

తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణలో గత ఎన్నికల తరువాత సీన్లు మరోసారి రిపీట్ అయ్యే లా కనిపిస్తున్నాయి. వరుసగా రెండు ఎన్నికల్లో టీఆర్ఎస్ విజయం సాధించి అధికారంలోకి రాగా, విపక్ష పార్టీల నుంచి ఎమ్మెల్యేలు అధికార పార్టీలో చేరారు. తాజాగా ఎన్నికల ఫలితాలు వచ్చిన కొన్ని గంటల్లోనే భద్రాచలం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీకి షాకిచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని కలిశారు. ఆ సమయంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. మిగతా 2లో..



## ఎర్రవెల్లి లోని పార్టీ నేతలతో కేసిఆర్ సమావేశం

కేసీఆర్ ని కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్న ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు

2 లో..




## చక్రం తిప్పిన సునీల్ కనుగోలు


తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ విజయం వెనుక స్ట్రాటజిస్ట్ సునీల్ కనుగోలు పాత్ర చాలా ఎక్కువ. స్ట్రాటజిస్టుగా సునీల్ కనుగోలు బాధ్యతలు తీసుకున్న తర్వాత కర్ణాటకలో గెలిపించారు. ఆ తర్వాత తెలంగాణ బాధ్యతలు తీసుకున్నారు. ఎప్పటికప్పుడు ప్రజా నాడి పడుతూ.. గెలుపు గుర్రాలైన అభ్యర్థులను ఎంపిక చేయడం దగ్గర నుంచి ప్రచార వ్యూహాలను క్రియేటివ్ గా చేయడం వరకూ మొత్తం సునీల్ కనుగోలు చూసుకున్నారు. సోషల్ మీడియాలో వచ్చిన ప్రకటనలు దినపత్రికల్లో వచ్చిన ప్రకటనలు ఎంతో క్రియేటివ్‌గా ఉన్నాయని చూసిన వారంతా మెచ్చుకున్నారు. అవన్నీ నిజాలేనని ఒక్కటీ అబద్ధం లేదని కాంగ్రెస్ గట్టిగా ప్రచారం చేయగలిగింది. తెలంగాణలో కాంగ్రెస్ విజయం వెనుక రేవంత్ సహా తెలంగాణ కాంగ్రెస్ నేతలు కష్టపడి పని చేయడంతో పాటు సునీల్ వ్యూహాలూ కలిసొచ్చాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని మిగతా 2లో..

## కేసీఆర్ రాజీనామాను ఆమోదించిన గవర్నర్

తెలంగాణ వీణ, పొలిటిక్స్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీఆర్ఎస్ ఓటమిని చవి చూసింది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 స్థానాల్లో విజయం సాధించి అధికారాన్ని కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ సీఎం పదవికి కేసీఆర్ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్‌కు పంపారు. అయితే, కేసీఆర్ రాజీనామాను గవర్నర్ తమిలసై సౌందర్య రాజన్ ఆమోదించినట్టు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. అయితే, కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు అపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని గవర్నర్ సూచించినట్లు సమాచారం.ఇక కొత్త ముఖ్యమంత్రి పరిపాలన ఎలా ఉంటుందో చూడాలనే విషయం పై తెలంగాణ ప్రజలలో ఉత్కంఠ నెలకొంది.



## టీఎస్‌పీసీసీ చైర్మన్ గా ప్రో.కోదండరాం?



తెలంగాణ వీణ, హైదరాబాద్: తెలంగాణలో ప్రభుత్వం మారటానికి ముఖ్యంగా గ్రూప్ 1, 2 పరీక్షల నిర్వహణ విఫలం కావడం, పేపర్ లీకేజీలు జరగడం, చైర్మన్ ని మార్చకపోవటం వంటి బలమైన కారణాలు ఉన్నాయి. తద్వారా ప్రభుత్వానికి చాలా చెడ్డపేరు వచ్చింది. టీఎస్‌పీసీసీకి నికార్సైన తెలంగాణ ఉద్యమకారుడు, పదవులకు దూరంగా ఉన్న ప్రో.కోదండరాం లాంటి నిస్వార్థ వ్యక్తులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పధవి అప్పగిస్తే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఇక రాబోయో కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ప్రో.కోదండరాం కు కీలక పదవి ఇచ్చేందుకు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.

# తెలంగాణలో మూడో శాసనసభ ఏర్పాటు

తతెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణలో కొత్త శాసనసభను ఏర్పాటు చేస్తూ గెజిట్ జారీ అయ్యింది. గవర్నర్ తమిళిసైకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్ నేతృత్వంలోని బృందం ఈ గెజిట్‌ను అందజేసింది. గెలుపొందిన ఎమ్మెల్యేల జాబితాను కూడా గవర్నర్‌కు సీఈవో వికాస్‌రాజ్ అందజేశారు. దీంతో తెలంగాణ రాష్ట్ర మూడో శాసనసభ ఏర్పాటైంది. ఇక కొత్త ముఖ్యమంత్రికి సంబంధించిన ప్రమాణ స్వీకార ప్రక్రియ అధికారికంగా ప్రారంభం కానుంది. ఈసీ బృందం గవర్నర్‌ను కలవడంతో కాంగ్రెస్ ప్రతినిధి బృందం కూడా గవర్నర్‌ను కలవనుంది. కాంగ్రెస్ శాసన భాపక్షనేతగా ఎన్నికైన వారి పేరును గవర్నర్‌కు నివేదించి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరతారు. అనంతరం సీఎల్పీ నేతకు డిజిగ్నేటెడ్ సీఎం హోదా ఇచ్చి ప్రమాణ స్వీకారానికి గవర్నర్ ఆహ్వానిస్తారు. వీలైనంత వరకు ఈ ప్రక్రియ ఇవాళే జరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మంత్రులకు వాహనాలు సిద్ధం : ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం కోసం రాజ్ భవన్‌లో ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఇవాళే ప్రమాణ స్వీకారం ఉండవచ్చన్న సమాచారం నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం కోసం అవసరమైన కుర్చీలు, టెంట్లు, సహా ఇతరత్రా సామగ్రిని ఇప్పటికే తరలించారు. సాధారణ పరిపాలనా శాఖ, ఆర్అండ్‌బీ, జీహెచ్ఎంసీ సహా ఇతర శాఖల అధికారులు అవసరమైన కసరత్తు చేశారు. శాసనసభ కార్యదర్శి నరసింహాచార్యులు రాజభవన్‌కు వెళ్లి.. ప్రస్తుతం అసెంబ్లీ రద్దు తీర్మాన ప్రతిని గవర్నర్‌కు అందించారు. కొత్త మంత్రుల కోసం వాహనాలను అధికారులు సిద్ధం చేశారు. దిల్‌కుష్ అతిథి గృహానికి వాహనాలను సిబ్బంది తీసుకొచ్చారు.

## జాతీయ రాజకీయాల్లోకి కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించబోతున్నారు. సోమవారంమే ప్రమాణస్వీకారం ఉంటుదన్న లీకులు వస్తున్నాయి. అయితే ఎన్నికలకు ముందే రేవంత్ ప్రకటించినట్లుగా డిసెంబర్ 9న ప్రభుత్వం కొలువు దీరుతుందా అన్నది రేపటిలోగా క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.ఇదిలా ఉంటే బీఆర్ఎస్‌ను ప్రజలు ప్రతిపక్షానికి పరిమితం చేశారు. ప్రజలు అప్పగించిన కొత్త బాధ్యతను విశ్వాసంతో నిర్వహిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. ఓటమిపై సమీక్ష నిర్వహించుకుంటామని తెలిపారు. ప్రతిపక్ష బాధ్యతను నిర్వహించే బీఆర్ఎస్‌కు శాసన సభా పక్ష నేతగా ఎవరు ఉంటారన్న చర్చ బీఆర్ఎస్‌తోపాటు తెలంగాణ ప్రజల్లో జరుగుతోంది. తొమ్మిదన్నరేళ్లు సీఎంగా బాధ్యతలు నిర్వహించిన కేసీఆర్.. ఇప్పుడు అవమాన భారంతో కనీసం గవర్నర్ కు నేరుగా రాజీనామా లేఖ పంపకుండా తన ఓఎస్డీకి ఇచ్చేసి ప్రగతిభవన్ ను ఖాళీ చేసి తన ఫాంహౌస్ కు వెళ్లిపోయారు. సీఎంగా అన్నేళ్లు చేసి ఒక సాధారణ ఎమ్మెల్యేగా ప్రతిపక్షంలో కూర్చుంటారా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. చంద్రబాబు నాయుడు మూడు పర్యాయాలు సీఎంగా పనిచేసినా వైఎస్సార్ హయాంలో, ప్రస్తుతం జగన్ హయాంలో విపక్ష నేతగా ఉన్నారు. కానీ, తెలంగాణలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో కేసీఆర్ వ్యక్తిత?వం, ఆయన అహంకార ధోరణి, అధికార కాంగ్రెస్ ఎదుట తలెత్తుకుని నిలబడతారా అన్నది ఆసక్తిగా మారింది. మరోవైపు బీఆర్ఎస్‌లో పార్టీ శాసన సభాపక్ష నేతగా కేటీఆర్ ఉంటారన్న చర్చ కూడా మొదలైంది.ప్రస్తుత పరస్థితుల్లో కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవచ్చని తెలుస్తోంది. ఆయన త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ నుంచి పోటీ చేసి పార్లమెంట్‌కు వెళ్తారని తెలుస్తోంది. ప్రస్తుతం మెదక్ ఎంపీగా కొత్త ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు. ఆయన అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాక నుంచి గెలిచారు. ఈ నేపథ్యంలో ఆయన స్థానంలో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కేసీఆర్ బరిలో ఉంటారని తెలుస్తోంది. అసెంబ్లీకి వెళ్లడం కన్నా.. పార్లమెంట్‌కు వెళ్లడమే మేలని.. అదే ఈ ఉద్యమనేతకు, సీఎంగా చేసిన కేసీఆర్ కు గౌరవంగా భావిస్తున్నట్లు సమాచారం.

## ఎర్రవెల్లి లోని పార్టీ నేతలతో కేసిఆర్ సమావేశం

తెలంగాణవీణ, హైదరాబాద్ : బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు సోమవారం గజ్వేల్ నియోజకవర్గం ఎర్రవెల్లి లోని తన నివాసంలో పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు కేసీఆర్ ని కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. వారికి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు పలువురు మాజీ మంత్రులు ఇతర నేతలు కూడా కేసీఆర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో కుత్బుల్లాపూర్లో కేపీ వివేకానంద ఘనవిజయం



తెలంగాణ వీణా,కుత్బుల్లాపూర్ : 22 రౌండ్లలో 85 వేల ఓట్ల మెజారిటీతో కేపీ వివేకానంద్ ఘన విజయం.22 రౌండ్లలో 85 వేల ఓట్ల మెజారిటీతో కేపీ వివేకానంద్ ఘన విజయం.కుత్బుల్లాపూర్ లో హ్యాట్రిక్ సృష్టించి చరిత్ర సాధించిన కేపీ వివేకానంద్ గౌడ్.

## రేవంత్ రెడ్డిని శుభాకాంక్షలు తెలిపిన జువ్వాడి బ్రదర్స్

తెలంగాణ వీణ, కోరుట్ల : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాబోయే ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని సోమవారం హైదరాబాద్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట సోదరుడు జువ్వాడి శేఖర్ రావు ఉన్నారు..



# కాంగ్రెస్‌తో టచ్‌లోకి నలుగురు






మొదటిపేజీ తరువాయి..

భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు వెంట ఉన్నారు. ఎస్టీ రిజర్వ్‌డ్ అయిన భద్రాచలం నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్యపై గెలుపొందారు.అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి చవిచూడటంతో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న కాంగ్రెస్ లోకి జంప్ కావాలని గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు యోచిస్తున్నట్లు కనిపిస్తున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేతల్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కలిశారని ప్రచారం జరుగుతోంది. తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్ లో ఈ ఫొటో హాట్ టాపిక్ గా మారింది. బీఆర్ఎస్ అభ్యర్థులు తమతో టచ్ లో ఉన్నారని, ఫలితాలు వచ్చాక కాంగ్రెస్ లో చేరతామని చెబుతున్నారని సైతం ఇటీవల రేణుక చౌదరి సహా కొందరు హస్తం పార్టీ నేతలు చెప్పడం తెలిసిందే. ప్రస్తుతానికి తెల్లం వెంకట్రావ్ మాత్రమే కాంగ్రెస్ నేతలను కలుసుకోగా, మరో నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హస్తం పార్టీ నేతలతో టచ్ లోకి వచ్చారని ప్రచారం జరుగుతోంది. వారిలో మాధరం కృష్ణారావు, వివేక్ గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, అరికపూడి గాంధీ ఉన్నారని హాట్ టాపిక్ అవుతోంది. త్వరలోనే దీనిపై స్పష్టత రానుంది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ ఓటమిపాలైంది. రాష్ట్రాన్ని ఇచ్చి, ప్రజల కల సాకారం చేశామని ఒక్క ఛాన్స్ కోరిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటేశారు. మొత్తం 119 స్థానాలుండగా.. కాంగ్రెస్ 64 సీట్లు కైవసం చేసుకుని మెజార్టీ నిలుపుకుంది. బీఆర్ఎస్ పార్టీ 39 స్థానాలకు పరిమితమైంది. బీజేపీ 8, ఎంఐఎం 7 స్థానాల్లో నెగ్గగా, సీపీఐ పోటీ చేసిన ఒక్క స్థానంలో విజయం సాధించింది. గత ఎన్నికల్లో కాంగ్రె స్ కేవలం 19 సీట్లు గెలిచింది, ఈసారి భారీగా పుంజు కుని మ్యాజిక్ ఫిగర్ అందుకుని ప్రభుత్వ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తోంది. 2018లో 88 స్థానాలు నెగ్గి తిరుగులేని ఆధిక్యం సాధించిన బీఆర్ఎస్ తాజా ఫలితాలలో భారీగా పతనమైంది. దాదాపు యాభై వరకు సీట్లు కోల్పోయి రెండో స్థానానికి పరిమితమైంది. బీజేపీ ఓటు బ్యాంకుతో పాటు సీట్లు సైతం పెరిగాయి. గత ఎన్నికల్లో ఒక్క సీటు నెగ్గిన బీజేపీ ఈసారి 8 మంది నేతలను అసెంబ్లీకి పంపిస్తోంది. కానీ పార్టీలో ప్రముఖ నేతలు ఓటమి కాషాయ దళాన్ని నిరుత్సాహానికి గురిచేసింది. ఎంపీలు బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, సోయం బాపూరావ్ ఓటమి చెందా రు. మరోవైపు కాంగ్రెస్ ఎంపీలు రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు తాజా ఎన్నికల్లో ఘన విజయం సాధించి అసెంబ్లీలో మరోసా రి అడుగుపెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.

# చక్రం తిప్పిన సునీల్ కనుగోలు

మొదటిపేజీ తరువాయి..

లేదు. సునీల్ కనుగోలు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ టాస్క్ ఫోర్స్ సభ్యుడిగా పనిచేస్తున్నారు. ఈయన బళ్ళారిలో తెలుగు మాట్లాడే కుటుంబంలో జన్మించారు. చెన్నైలో చదువుకున్నారు. అమెరికాలో ఎంబీఏ చేశారు. అక్కడే ఓ కన్సల్టెన్సీ సంస్థలో పనిచేశారు. అసోసియేషన్ ఆఫ్ బ్రిలియంట్ మైండ్స్ (ఏబీఎం) కు సహవ్యవస్థాపకుడిగా సునీల్ కనుగోలు రాజకీయ వ్యూహకర్త ప్రయాణం మొదలుపెట్టారు.ఈ సంస్థ భారతీయ జనతా పార్టీ కోసం ఎన్నికల వ్యూహాలు రూపొందించింది. 2014లో నరేంద్రమోదీని ప్రధాని అభ్యర్థిగా ప్రచారం చేయడానికి ప్రశాంత్ కిషోర్ తీసుకువచ్చిన సిటిజెన్స్ ఫర్ అకౌంటబుల్ గవర్నెన్స్ లో సునీల్ భాగస్వామిగా ఉన్నారు. తర్వాత ప్రశాంత్ కిషోర్ తో విడిపోయి సొంత కన్సల్టెన్సీని పెట్టుకున్నారు. 2022లో కాంగ్రెస్ పార్టీ కీలక ఎన్నికల వ్యూహకర్తగా నియమితులయ్యాక సోనియాగాంధీ ఈయనను 2024 లోక్‌సభ పోల్స్ టాస్క్ ఫోర్స్ సభ్యునిగా నియమించారు.కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు వెనుక సునీల్ కనుగోలు విభిన్నమైన ఆలోచనలు, చక్కని ఇన్‌పుట్స్ ఉన్నాయి. కర్ణాటక ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బొమ్మైపై 40 శాతం కమిషన్ తీసుకుంటున్నారంటూ కర్ణాటక కాంట్రాక్టర్స్ అసోసియేషన్ చేసిన ఆరోపణలను కాంగ్రెస్ ప్రచారాస్త్రంగా మార్చడంలో సునీల్ సక్సెస్ అయ్యారు. 'పేసీఎం' పేరుతో సామాన్యుల వరకు ఈ ప్రచారాన్ని తీసుకువెళ్ళారు. అలాగే అమూల్ వర్సెస్ నందినీ డెయిరీ వ్యవహారాన్ని కన్నడిగుల ఆత్మగౌరవంతో ముడిపెట్టడంతో సునీల్ వ్యూహాలు బలంగా పనిచేశాయి. ఐదు గ్యారంటీలతో చేసిన ప్రచారం ప్రజల్లోకి వెళ్లింది. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలవగానే ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సునీల్ కనుగోలును తన సలహాదారుగా నియమించుకుని కేబినెట్ ర్యాంక్ ఇచ్చారు. కానీ ఆ పదవిలో సునీల్ కనుగోలు చేరలేదు. తెలంగాణలో రూ.500లకే గ్యాస్ సిలెండర్, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ. 2500 , ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా కింద ఇస్తున్న మొత్తాన్ని రూ.15వేలకు పెంచడం, కౌలు రైతులకూ ఈ పథకం వర్తింపజేయడం, వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు, వరిపంటకు ఏడాదికి రూ. 500 బోనస్, గృహజ్యోతి కింద ప్రతి ఇంటికి రూ. 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా ఇవ్వడం, ఇందిరమ్మ ఇళ్ళు, యువ వికాసం, చేయూత పథకాలతో కాంగ్రెస్ పార్టీ సామాన్యల మనసు గెలుచుకునేలా మేనిఫెస్టో రూపొందించడంలో సునీల్ కనుగోలు కీలక పాత్ర పోషించారు. కర్ణాటకతో పాటు తెలంగాణ కోసం వ్యూహాలు సిద్ధం చేస్తూ వస్తున్న సునీల్ కనుగోలు టీం హైదరాబాద్ లో ఓ వార్ రూంను ఏర్పాటు చేసుకున్నారు. అయితే ఆ వార్ రూపంపై 2022 డిసెంబరులో తెలంగాణ పోలీసులు దాడి చేశారు. మైండ్ షేర్ ఎనలిటిక్స్ పేరుతో నడుస్తున్న కార్యాలయం నుంచి కంప్యూటర్లు తీసుకెళ్లారు. ఆయనపై కేసులు పెట్టారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గౌరవానికి భంగం కలిగించే రీతిలో సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెడుతున్నారంటూ కేసు నమోదు చేశారు. ఆయన విచారణకు కూడా హాజరయ్యారు. ఓ సందర్భంలో అరెస్టు చేస్తారన్న ప్రచారం జరిగింది. తెలంగాణలో పారిన సునల్ కనుగోలు వ్యూహాలు ఎన్నికలు జరిగిన మధ్యప్రదేశ్, చత్తీస్ ఘడ్, రాజస్థాన్ లలో ఎందుకు పారలేదన్నది చాలా మందికి వచ్చే డౌట్. అయితే అక్కడ ఉన్న కాంగ్రెస్ పెద్ద నాయకులు అశోక్ గెహ్లాద్, కమల్ నాథ్ వంటి వారు సునీల్ కనుగోలుకు హిందీబెల్ట్ రాజకీయాల గురించి తెలియదని.. ఆయన సలహాలు సూచనలు పాటించలేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. అందుకే ఆయన ఎక్కువగా తెలంగాణపై దృష్టి సారించారని అంటున్నారు.




# పాపం.. మంత్రులు

తెలంగాణ వీణ, హైదరాబాద్ : నిన్నటి దాకా వాళ్లంతా మంత్రులు. ఓటమి ఎరుగని ధీరులు. ఇప్పుడు కాంగ్రెస్ గాలిలో ఓటమి పాలయ్యారు. ఒకళ్లు కాదు ఇద్దరు కాదు?ఏకంగా పలువురు మంత్రులు పరాజయం పాలయ్యారు దశాబ్దాల నుంచి గెలుస్తున్న సీనియర్ నేతలు సైతం ఓడిపోయారు. కొందరైతే యువ నేతల చేతుల్లో పరాజయాన్ని చవిచూశారు. ఇప్పటిదాకా ఏ ఎన్నికల్లోనూ ఓటమి ఎరుగని ధీరుడు, పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఈసారి మాత్రం పాలకుర్తిలో ఓడిపోయారు. గతంలో టీడీపీలో, ఇప్పుడు బీఆర్ఎస్‌లో ఆయన వరుసగా గెలుస్తూ వస్తున్నారు. ఆయనపై కాంగ్రెస్ అభ్యర్థి, యువ నాయకురాలు యశస్విని రెడ్డి గెలిచారు.

### ఎర్రబెల్లి దయాకర్ విజయాలకు బ్రేక్

పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఎర్రబెల్లి దయాకర్‌రావు ఓటమిపాలయ్యారు. ఆరుసార్లుగా విజయాలు సాధిస్తూ వస్తున్న ఎర్రబెల్లి ఈసారి మాత్రం బోల్తాపడ్డారు. ఆయనపై కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన యశస్విని రెడ్డి విజయం సాధించారు. 2014 ఎన్నికల వరకు టీడీపీ తరఫున పోటీ చేస్తూ విజయాలు సాధిస్తూ వచ్చిన ఎర్రబెల్లి... 2018లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి జంగా రాఘవరెడ్డిపై 53వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2018లో గెలిచిన తర్వాత దయాకర్‌రావు కేసీఆర్ కేబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. టీడీపీ అభ్యర్థిగా ఐదుసార్లు విజయం సాధిస్తే... ఒక్కసారి బీఆర్ఎస్ నుంచి గెలిచారు. ఒకసారిగా ఎంపీగా కూడా విజయం సాధించారు.

### సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

మంత్రి నిరంజన్‌రెడ్డి వనపర్తి నియోజకవర్గంలో ఓటమిపాలయ్యారు. ఆయనపై టీ మేఘారెడ్డి విజయం సాధించారు. ఆమె కాంగ్రెస్ తరఫున పోటీ చేసి విజయాన్ని ముద్దాడారు. తెలంగాణ ఉద్యమం నుంచి కేసీఆర్‌కు సన్నిహితంగా ఉన్న నిరంజన్‌రెడ్డి 2014 ఎన్నికల్లో ఓడిపోయారు. తర్వాత 2018లో నిరంజన్‌రెడ్డి విజయం సాధించారు. వ్యవసాయశాఖ మంత్రి అయ్యారు. ఆది నుంచి వనపర్తిలో కాంగ్రెస్ పార్టీకి మంచి పట్టు ఉంది. 2014లో అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ హవా కొనసాగినా ఇక్కడ మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు. కాంగ్రెస్ లీడర్ చిన్నారెడ్డి నాలుగు సార్లు విజయం సాధించారు. చివరకు ఆయన 2018లో ఓడిపోయారు. బీఆర్ఎస్‌లో ఉంటూ రాజకీయం చేసిన మేఘారెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు.

### పువ్వాడ అజయ్ కు షాక్

ఖమ్మంలో మంత్రి పువ్వాడ అజయ్ ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన తుమ్మల నాగేశ్వరరావు చేతిలో అజయ్ ఓటమి పాలయ్యారు. 2018లో టీడీపీ నుంచి నామా నాగేశ్వరరావు పోటీ చేస్తే ఆయనపై పువ్వాడ అజయ్ విజయం సాధించారు. 2014లో ఆయన కాంగ్రెస్‌లో ఉండి పోటీ చేశారు. ఇక్కడ టీడీపీ, కాంగ్రెస్ మధ్య జరిగిన పోటీలో కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన అజయ్ విజయం సాధించారు. తర్వాత బీఆర్ఎస్‌లో చేరి మంత్రి పదవి చేపట్టారు. 2018లో బీఆర్ఎస్ టికెట్‌పై విజయం సాధించారు. పువ్వాడ అజయ్ పై ఓడిపోయిన తర్వాత నామా నాగేశ్వరరావు టీడీపీకి గుడ్‌బై చెప్పేసి బీఆర్ఎస్‌లో చేరిపోయారు. తర్వాత ఖమ్మం ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. 2014లో ఓడిపోయిన తుమ్మల నాగేశ్వరరావు గతంలో సత్తుపల్ల నుంచి మూడుసార్లు గెలుపొందారు.అది రిజర్వ్‌డ్ నియోజకవర్గం కావడంతో ఆయన ఖమ్మం నియోజకవర్గానికి షిఫ్ట్ అయ్యారు. మొదట విజయం సాధించారు. కానీ 2014లో ఓడిపోయారు. తర్వాత బీఆర్ఎస్‌లోకి మారి ఎమ్మెల్సీ అయిన తర్వాత మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తర్వాత పాలేరు ఉపఎన్నికల్లో విజయం సాధించారు. 2018లో ఓడిపోవడంతో బీఆర్ఎస్‌లో ప్రాధాన్యత తగ్గింది. 2023 ఎన్నికల నాటికి కాంగ్రెస్‌లో చేరి ఇప్పుడు మంత్రి పువ్వాడ అజయ్‌పై పోటీ చేసి విజయం సాధించారు.

### కొప్పుల ఈశ్వర్ ఓటమి

ధర్మపురిలో పోటీ చేసిన కొప్పుల ఈశ్వర్ ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ విజయం సాధించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా పోటీ హోరాహోరీగా సాగింది. ఇప్పుడు గెలిచిన అడ్లూరి లక్ష్మణ్‌పై కొప్పుల ఈశ్వర్ అతి తక్కువ మార్జిన్ అంటే 441 ఓట్లతో విజయం సాధించారు. దీనిపై హైకోర్టులో కేసు కూడా వేశారు లక్ష్మణ్.








### శ్రీనివాస్ గౌడ్ హ్యాట్రిక్ మిస్

మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఓటమిపాలయ్యారు. గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా ఉంటూ రాజకీయ రంగ ప్రవేశం చేసిన శ్రీనివాస్ గౌడ్ ఉద్యమం టైంలో చురుగ్గా ఉండటం ఆయనకు బాగా కలిసి వచ్చింది. 2014, 2018 ఎన్నికల్లో విజయం సాధించి మంత్రిగా కూడా బాధ్యతలు చేపట్టారు. 2018 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి చంద్రశేఖర్‌పై విజయం సాధించారు. 2014లో శ్రీనివాస గౌడ్ , బిజెపి అభ్యర్థి శ్రీనివాసరెడ్డిపై మూడు వేల ఓట్ల తేడాతో విజయం సాధించారు.

### అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఓటమి

నిర్మల్ నియోజకవర్గంలో పోటీ చేసిన ఇంద్రకరణ్ రెడ్డి ఓటమి పాలయ్యారు. బీజేపీ అభ్యర్థి మహేశ్వర్‌రెడ్డి విజయం సాధించి బీఆర్ఎస్‌తోపాటు కాంగ్రెస్‌కు షాక్ ఇచ్చారు. గతంలో కూడా మహేశ్‌రెడ్డి రెండోస్థానంలో నిలిచారు. నాలుగు సార్లు విజయం సాధిస్తూ వచ్చిన ఇంద్రకరణ్ రెడ్డి ఈసారి ఎదురు దెబ్బ తగిలింది. ఇంద్రకరణ్ రెడ్డి 2014లో బీఎస్పీ టికెట్‌పై పోటీ చేసి గెలిచారు. తర్వాత బీఆర్ఎస్‌లో చేరిపోయారు. 2018లో కారు గుర్తుపై విజయం సాధించారు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..



# ఆంధ్రప్రదేశ్

## మిచాంగ్ తుపాను పట్ల అప్రమత్తంగా ఉండండి

**రెవెన్యూ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు**
**టెలికాన్ఫరెన్స్ లో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్**



తెలంగాణ వీణ, నంద్యాల : నైరుతి బంగాళాఖాతంలో నెలకొన్న తీవ్ర వాయుగుండం తుపానుగా మారుతున్న దృష్ట్యా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. సోమవారం ఆయన చాంబర్లో తుఫాన్ ప్రభావిత పరిస్థితుల అప్రమత్తతపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ మిచాంగ్ తుపాను ప్రభావిత కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్నిరకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా రుద్రవరం, ఆళ్లగడ్డ తదితర ప్రభావిత మండలాల్లో మరింత అప్రమత్తంగా ఉండి సంభవించే అంతరాయాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వ్యవసాయ శాఖ, వ్యవసాయ అనుబంధ రంగాలు, విద్యుత్తు రవాణా, ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, అగ్నిమాపక శాఖ, డిఎంహెచ్వో సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు వేసుకున్న పంటలను తుఫాన్ పరిస్థితుల నుండి కాపాడుకునేందుకు అవసరమైన చర్యలను రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సమాచారం అందించాలని వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని జలాశయాలు, చెరువులలోని నీటి సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రజలను అప్రమత్తం చేయాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రక్షిత మంచినీరు, నిత్యావసర సరకుల పంపిణీ, వైద్య శిబిరాల ఏర్పాటుపై సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్డీఓలు, తాసిల్దార్లు ఎప్పటికప్పుడు వర్షపాతం నమోదు వివరాలను తెలుసుకుంటూ సంబంధిత ప్రభావిత మండలాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా సిద్ధంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్డీవో కార్యాలయంలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసుకొని ఎల్లవేళలా 24/7 సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి జిల్లాలో రెవెన్యూ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నంద్యాల కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08514`294898, నంద్యాల ఆర్డీవో కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08514`221550, ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నెంబర్ 7815959529, డోన్ ఆర్డీవో కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నెంబర్ 7815959535 లను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.



## ఏపీని ముంచెత్తిప వానలు

తెలంగాణ వీణ, విశాఖపట్టణం : బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను కోస్తావైపు కదులుతున్నట్టు వాతావరణశాఖ ప్రకటించింది. గంటకు 14 కిలోమీటర్ల వేగంతో కదులుతున్న తుఫాన్ పశ్చిమ మధ్య బంగాళాఖాతనికి ఆనుకుని నైరుతి బంగాళా ఖాతం లో కేంద్రీకృతమై ఉందని తెలిపింది. వాతావరణశాఖ తాజా వెల్లడిరచిన వివరాల ప్రకారం పాండిచ్చేరికి 200 కిలోమీటర్లు, చెన్నైకి 130 కిలో మీటర్లు, నెల్లూరుకు 220, బాపట్లకు 330, మచిలీపట్నానికి 350 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది సోమవారం రాత్రి నుంచి మంగళివారం ఉదయం లోగా నెల్లూరు`మచిలీపట్నం మధ్య తీరం దాటే అవకాశముందని వెల్లడిరచారు. తుఫాను తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. మత్స్యకారులను వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. కోస్తా, రాయలసీమలో సోమ మంగళవారాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఈ క్రమంలో ఆప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.విశాఖ, అనకాపల్లి జిల్లాలో తుఫాను ప్రభావం మొదలైంది. ఉదయం నుంచి అనేక ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో స్కూళ్లు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. తుఫాను నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. విశాఖపట్టణ ప్రాంతంలో తుఫాను రక్షిత భవనాలు ఏర్పాటు చేశారు. ముంపు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకుఏర్పాట్లు చేశారు. అధికారులు, సిబ్బందికి సెలవులు రద్దు చేశారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని అధికారులు సమీక్షిస్తున్నారు. తుఫాన్ ప్రభావంతో కావలి రూరల్ మండలం తుమ్మలపెంటలో 200 మీటర్ల మేర సముద్రం ముందుకు వచ్చింది. సముద్రం అల్లకల్లోంగా మారింది. అలలు ఉవ్వెత్తున ఎగసి పడుతున్నాయి. అలల తాకిడికి సముద్ర తీరం కోతకు గురవుతోంది. తీరప్రాంతలోని మత్స్యకారులను సురక్షింత ప్రాంతాలకు తరలించారు. ఉమ్మడిచిత్తూరు జిల్లాలో తుఫాను ప్రభావం మొదలైంది. పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. తిరుపతి జిల్లాలో అత్యధికంగా బి.ఎన్ కండ్రిగ మండలంలో 156.8 మిల్లీ మీటర్లు, వరదయ్యపాలెం మండలంలో 129.2 మిల్లీ మీటర్లు, శ్రీకాళహస్తిలో 124.0 మిల్లీ మీటర్లు వర్షపాతంనమోదైంది.

# అప్రమత్తంగా వుండాలి

### ప్రాణనష్టం జరగడానికి వీలు లేదు
### అన్నీ జాగ్రత్తలు తీసుకోవాలి
### సీఎం జగన్ మోహన్ రెడ్డి




తెలంగాణ వీణ, అమరావతి : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సోమవరం తుఫాను ప్రభావిత 8 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.అధికారులు తుపాను నేపథ్యంలో చేపడుతున్న సహాయ, పునరావాస కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటివరకు సుమారు 1 లక్ష టన్నుల ధాన్యాం సేకరణ. మరో 6.50 లక్షల టన్నుల ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెపారు. సీఎం మాట్లాడుతూ తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ ఈ 8 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ప్రభుత్వ యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి. హుద్ హుద్ లాంటి పెద్ద తుఫానులను కూడా మన రాష్ట్రం చూసింది. అటువంటి తుపాన్లను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో మంచి అనుభవం మన అధికారులకు ఉంది. 210 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే పరిస్థితిని కూడా ఎదుర్కొన్నాం. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేకపోయినా..ఈ తుపాన్ పట్ల అప్రమత్తంగా ఉంటూ, యంత్రాంగం సీరియస్గా ఉండాలని అన్నారు. మంగళవారం మధ్యాహ్నం బాపట్ల సమీపంలో తుపాన్ తీరం దాటే అవకాశం ఉందని ఐఎండీ అధికారులు చెబుతున్నారు. అప్పుడు గంటకు 110 కిమీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని చెబుతున్నారు. వర్షాలు కూడా కురుస్తాయి. 7వ తేదీ నాటికి పరిస్థితులు కుదుటపడే అవకాశాలున్నాయి. ప్రతి జిల్లాకు సీనియర్ ఐఏఎస్లను ప్రత్యేక అధికారులు నియమించాం. వీరంతా కూడా జిల్లాల్లో యంత్రాంగంతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షిస్తారు. ఇవాళ సాయంత్రం నుంచి మీ ఈ జిల్లాల్లో అందుబాటులో ఉంటారు.ఇవన్నీ చేయడంతో పాటు జిల్లా కలెక్టర్లు అందరూ చాలా ముఖ్యమైన అంశాలను గుర్తుంచుకోవాలి. ప్రతి కలెక్టర్, ఎస్పీ దీన్నొక సవాలుగా తీసుకుని పనిచేయాలి. ఎలాంటి ప్రాణనష్టం జరగడానికి వీలులేదు. మనుషులుతో పాటు పశువులకూ ఎలాంటి ప్రాణనష్టం రాకూడదు. ఆ మేరకు తగిన జాగ్రత్తలు కచ్చితంగా తీసుకోవాలని అన్నారు.ఒకవైపు ఇది చేస్తూనే.. మరోవైపున ఖరీఫ్ పంటల సంరక్షణకు కూడా తగిన చర్యలు తీసుకోవాలి. ప్రత్యేకంగా ధాన్యంపై ప్రత్యేక ధ్యాస పెట్టాలి. కోతకు వచ్చిన ఖరీఫ్ పంట కాపాడుకోవడం అన్నది చాలా ముఖ్యమైన అంశం. ఇప్పటికే 97 వేల టన్నులు సేకరించాం. మరో 6.50 లక్షల టన్నుల ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాం.మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే...పంట ఇంకా ఎక్కడ కోత కోయలేదో... దాన్ని వాయిదా వేసే విధంగా రైతులకు నచ్చజెప్పాలని అన్నారు. తుపాను ప్రభావం ఉన్న ప్రాంతాల నుంచి అక్కడ వారిని సురక్షతి ప్రాంతాలకు తరలించాలి. 181 సహాయ పునరావాస కేంద్రాలను ఇప్పటికే ఈ 8 జిల్లాల్లో ఏర్పాటు చేశారు. మొత్తంగా 308 సహాయ పునరావాస శిబిరాలు కూడా ఏర్పాటుకు గుర్తించామని అధికారులు చెప్పారు. ఎక్కడ అవసరం ఉంటే.. అక్కడ వేగంగా పునరావాస శిబిరాలను ఏర్పాటు చేసి, లోతట్టు ప్రాంతాల వారిని అక్కడికి తరలించాలి. ఇప్పటికే 5 ఎన్డీఆర్ఎఫ్, మరో 5 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయ కార్యక్రమాలకు సిద్ధంగా ఉన్నారు. ఇతర రాష్ట్రాలకు లేని, మనకు మాత్రమే ఉన్న మరో బలం ఏమిటంటే.. మన గ్రామాల్లో ఉన్న సచివాలయ వ్యవస్థ, వాలంటీర్లు వ్యవస్థ. ప్రతి గ్రామంలోనూ విలేజ్ క్లినిక్స్, రైతు భరోసా కేంద్రాలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఇది మనకు ఉన్న పటిష్టమైన బలం. ప్రతి 50?70 ఇళ్లకు ఒక వాలంటీర్ అందుబాటులో ఉన్న గొప్ప పరిస్థితి ఇతర రాష్ట్రాలకు లేదు.మనం క్రియేట్ చేసిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఎంత సమర్థవంతంగా వాడుకోగలిగితే.. అంత మంచి ఫలితాలు వస్తాయి. ప్రజల ప్రాణాలను రక్షించడంలో, తుపాను వల్ల, తీవ్రంగా దెబ్బతిన్న ఇళ్లు, రోడ్లు దెబ్బతినే అవకాశాలున్న ప్రాంతాల్లో వీరి సేవలను వినియోగించుకోవాలి. మనం ఏర్పాటు చేస్తున్న సహాయ శిబిరాలలో మనం వెళితే ఎలాంటి సౌకర్యాలు, వైద్య సదుపాయాలు, భోజనం, వసతి ఉండాలని కోరుకుంటామో.. అదే తరహాలో అక్కడ సౌకర్యాలు ఉండేలా చూడాలి. మందులు, తాగునీరు, మంచి ఆహారం అందించాలి. కాస్త డబ్బు ఖర్చు అయినా ఫర్వాలేదు. సదుపాయాల విషయంలో ఎలాంటి లోటు రాకూడదు. బాధితుల పట్ల మానవతాదృకృధంతో మెలగాలి. బాధితులు క్యాంపు నుంచి ఇంటికి వెళ్లేటప్పుడు చిరునవ్వుతో వెళ్లాలి. ప్రతి ఒక్కరికీ రూ.1000 ఇవ్వాలి. కుటుంబానికి అయితే గతంలో మాదిరిగా కాకుండా మరో రూ.500 పెంచి రూ.2500 ఇవ్వాలి. క్యాంపుకు వచ్చిన ప్రతి ఒక్కరూ ఇంటికి వెళ్లేటప్పుడు చిరునవ్వుతో వెళ్లాలి.క్యాంపులకు రాకుండా ఇళ్లల్లోకి నీళ్లు వచ్చిన వారికి, క్యాంపు నుంచి మరలా వాళ్ల ఇళ్లకు వెనక్కి వెళ్లే వారికైనా వారికి అందాల్సిన 25 కేజీల బియ్యం, కందిపప్పు, పామాయిల్, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు కిలో చొప్పున అందించాలి. ఈ రేషన్ వారికి సకాలంలో సక్రమంగా అందించాలి. తుపాను ప్రభావంతో గాలులు, వర్షాలు వల్ల దెబ్బతిన్న గుడిసెలు, ఇళ్లు ఉంటే వారి పట్ల మానవతా ధృకృధంతో సాయం చేయాలి. తక్షణమే రూ.10 వేలు ఇచ్చి... వారిని ఆదుకోవాలి. వారు కొత్త నివాసం ఏర్పాటు చేసుకునేట్టు దయతో, సానుభూతితో అందించాలి. సకాలంలో పరిహారం అందించాలి. తుపాను తగ్గు ముఖం పట్టిన 48 గంటల్లో ఇవి చేయాలి. అప్పుడే వారికి సంతోషాన్ని ఇవ్వగలుగుతాం.గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థను సక్రమంగా వినియోగించుకుని బాధితులను గుర్తించడంతో పాటు నష్టాన్ని అంచనా వేయాలి. సకాలంలో వారికి ఇవ్వాల్సినవి అందించాలి. ఎమర్జెన్సీ సర్వీసుల నిర్వహణపైనా దృష్టి పెట్టాలి. తాగునీటి సౌకర్యాలు, జనరేటర్ ఏర్పాటు, బాలింతలు, గర్భిణీలను ఆసుపత్రులకు తరలించడం వంటి కీలక అంశాలను కూడా త్వరితగతిన చేపట్టాలన్న సీఎం. తుపాను తీరం దాటి, వర్షాలు తగ్గిన తర్వాత పంట నష్టంపై వెంటనే ఎన్యూమరేషన్ పూర్తి చేయాలి. దీనికోసం మీకు తగిన టైం ఇచ్చిన తర్వాత... నేను కూడా ప్రజల దగ్గరకు వెళ్లి.. కలెక్టర్లు బాగా చేశారా ? లేదా? అని అడుగుతాను. మా కలెక్టర్ బాగా చేశారు అన్న మాట ప్రజల దగ్గర నుంచి వినడం కోసం.. ఆ సంతోషాన్ని పంచుకోవడం కోసం నేను మీ దగ్గరకు వస్తాను. తనుపాను బాధిత ప్రాంతాల్లో తిరుగుతాను, ప్రభుత్వ యంత్రాంగం పనితీరుపై అడిగి తెలుసుకుంటాను.నాకు సహాయం అందలేదని, బాగా చూసుకోలేదన్న మాట ఒక్క మనిషి నుంచి కూడా వినిపించకూడదు. మా కలెక్టర్ బాగా చూసుకోలేదన్న మాట కూడా వినిపించకూడదు. సంతృప్తకర స్థాయిలో బాధితులందరికీ సహాయం అందాలి. ఈ విషయాన్ని కలెక్టర్లు అందరూ దృష్టిలో పెట్టుకోవాలి. ఈ సాయంత్రం నుంచి ప్రత్యేకాధికారులు కూడా జిల్లాల్లో పర్యవేక్షణ ప్రారంభిస్తారని అన్నారు.సహాయచర్యల కోసం డబ్బులుకు సంబంధించి.. ఇంకా రూ.2 కోట్లు కంటే ఎక్కువ అవసరమైతే .. వెంటనే పంపించడానికి అన్ని రకాలుగా ఏర్పాట్లు చేశాం. సీఎస్ గారు, రెవెన్యూ ఉన్నతాధికారులతో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులంతా అందుబాటులో ఉన్నారు. ఒక ఫోన్ కాల్ దూరంలో మేం ఉంటాం. మీకు ఏం కావాలన్నా వెంటనే అడగండి. మీకు ఏం కావాలన్నా వెంటనే ఏర్పాటు చేస్తాం. అవసరమైన సహాయక చర్యలు చేపట్టండి అని సీఎం కలెక్టర్లకు నిర్దేశం చేశారు.

# తిరుపతి జిల్లాలో పలు గ్రామాలు జలదిగ్బంధం





తెలంగాణ వీణ, తిరుపతి : సత్యవేడు నియోజకవర్గంలో తుఫాను తీవ్ర ప్రభావం చూపుతోంది. గాలుల తీవ్రత గంట గంటకు పెరుగుతోంది. పెనుగాలుల తీవ్రతకు చెట్లు,విద్యుత్ స్తంభాలు నెలకొరుగుతున్నాయి. వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.తిరుపతి చెన్నై జాతీయ రహదారిపై పలుచోట్ల చెట్లు నేల కూలడంతో ట్రాఫిక్ సమస్య వాహనదారులు పూర్తిగా ఇబ్బందులు గురవుతున్నారు.ప్రధానంగా వరదయ్యపాలెం మండల కేంద్రంతో పాటు అనిల్ సెంటర్, అవంతి సెంటర్ నీటిమయంగా మారాయి. బి.జి.ఆర్ ఎస్టి కాలనీ, కలెత్తూర్ ఎస్టి కాలనీ, చావాలి సుమారు 10 గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుని రాకపోకలు నిలిచిపోయాయి.వరదయ్యపాలెం మండల కేంద్రం చుట్టూ ఉన్న పాములు కాలువ, సున్నపు కాలువ , కదూరు క్రాస్ కాలువల్లో నీటి ప్రవాహం గంట గంటకు ఉదృతంగా మారుతుంది. దీంతో శ్రీకాళహస్తి వైపు నుంచి నుంచి వచ్చే వాహనాలకు రాకపోకలను అధికారులు ఆపేశారు.నాగలాపురం మండలం టీపీపాలెం వద్ద ఉన్న గొడ్డేరు వాగు ఉదృతంగా ప్రవహిస్తుండడంతోఆమార్గంలోని సుమారు 15 గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి.నియోజకవర్గంలోని అరుణానది పరవళ్ళుతొక్కుతోంది.అరుణానధి ప్రవాహ ఉధృతికి నారాయణవనం సముదాయం గ్రామం వద్ద కాజువేపై వరద నీరు భారీగా ప్రవహిస్తూ ఉండడంతో రాకపోకలు ఆగిపోయాయి. కేవీబి పురం మండలం లోని కాలంగి రిజర్వాయర్లో నీటిమట్టం పెరుగుతుండడంతో ముందస్తు జాగ్రత్తలో భాగంగా అధికారులు రిజర్వాయర్ చెందిన ఎనిమిది మినీగేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. దీంతో కాలంగి పరివాహక ప్రాంతంలోని కేవీబీపురం, బుచ్చినాయు డుకండ్రిగ, సూళ్లూరుపేట మండలాల్లో గ్రామాల్లోని గ్రామాల ప్రజలను అధికారుల అప్రమత్తం చేశారు. అదేవిధంగా పిచ్చాటూరు మండలంలోని ఆరణియర్ ప్రాజెక్ట్ సామర్థ్యంబి 31 అడుగులు కాగా ప్రస్తుతం నీటి నిలువ దాదాపు 25 అడుగులకు చేరింది. 28 అడుగులకు చేరుకుంటే గేట్లు ఎత్తివేసే అవకాశాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. మరో వైపు అరణి యార్ ప్రాజెక్టుకు వరద నీరు భారీగా పెరుగుతున్నాడంతో గేట్లనెత్తి నీటిని విడుదల చేసెందుకు అధికారులు ఏర్పాటు చేశారు. దీంతో లోతట్టు ప్రాంత ప్రజలకు అప్రమత్తం చేస్తూ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

### తిరుపతిలో ప్రతి వీధి లైట్ వెలగాల్సిందే :` కమిషనర్ హరిత

తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి ఒక్క వీధి లైట్ వెలగాల్సిందేనని, అవసరమైన చోట్ల మరిన్ని వీధి లైట్లు ఏర్పాటు చేయాలని తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమంలో కమిషనర్ అర్జీలను స్వీకరించి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పూలవానిగుంట మైత్రీ అపార్ట్మెంట్ వద్ద వీధి లైట్లు వెలగడం లేదని, చీకట్లో పాములు,పురుగులు ఇండ్ల వద్దకు వస్తున్నాయనే పిర్యాధుపై కమిషనర్ హరిత ఐఏఎస్ స్పందిస్తూ నగరంలోని ప్రతి ఒక్క వీధి లైట్ వెలగాల్సిందేనని, లైట్లు వెలగడం లేదని పిర్యాధులు రాకుండా నిత్యం లైట్లు వెలుగుతున్నాయా లేదా అని పర్యవేక్షణ వుండాలని, పాడైన లైట్లను వెంటనే మరమ్మత్తులు చేయించాలని, అవసరమైన చోట్ల వీధి లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. అదేవిధంగా జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సచివాలయ అడ్మీన్లకు సూచనలు జారీ చేస్తూ తుఫాను హెచ్చరికలపై జాగ్రత్తగా వుండేలని, సమస్య ఎక్కడన్నా కనిపిస్తే వెనువెంటనే తమకి తెలియజేయాలన్నారు. సోమవారం వచ్చిన పిర్యాధుల్లో ముఖ్యంగా రాఘవేంద్రనగర్లో సైడు కాలువల కొరకు త్రవ్వినారని, సగమే కట్టడంతో మురుగునీరు ఇండ్ల ముందు నిలుస్తున్నదని, గాయత్రీనగర్లో వున్న తమకు రేషన్ కార్డ్ మంజూరు చేయించాలని, డి.ఆర్.మహాల్ ఏరియాలోని గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్ క్రింద కామన్ ఏరీయాను ఆక్రమించారని, చింతలచేనులోని రోడ్డుకు అప్రోచ్ రోడ్డు వేయించాలనే పిర్యాధులు, అర్జీలపై కమిషనర్ హరిత ఐఏఎస్ స్పందిస్తూ సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, రెవెన్యూ అధికార్లు కె.ఎల్.వర్మ, సేతు మాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డి ప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, వెటర్నరీ ఆఫి సర్ డాక్టర్ నాగేంధ్ర రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, సూ పర్డెంట్లు,డిఈలు,ఆర్.ఐలు,ఇతరఅధికారులు పాల్గొన్నారు.





ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఎన్నికల ఇంఛార్జి రావుల శ్రీధర్ రెడ్డి.
( తెలంగాణవీణ, ఉప్పల్ )

## గన్ మెన్లను వద్దన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



తెలంగాణవీణ, ఉప్పల్ ; ఉప్పల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన బండారి లక్ష్మారెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఆయన కు కేటాయించిన గన్ మెన్లను వద్దని తిప్పి పంపించారు. ఉప్పల్ నియోజకవర్గంలో పది కిలోమీటర్ల లోపే ఉంటోందనీ నిత్యం ప్రజల మధ్యే మమేకమై తిరిగే తనకు గన్ మెన్లు అవసరం లేదన్నారు. గన్ మెన్ల వల్ల ప్రజలు తనను సునాయసంగా కలిసే అవకాశం ఉండదనీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశమున్నందున గన్ మెన్ల అవసరం లేదన్నారు. ఎన్నికల ముందు కూడా తనకు గన్మెన్లను పంపితే తిరస్కరించినట్లు చెప్పారు. నిత్యం ప్రజల్లో ఉండే తనకు గన్ మెన్లు అవసరం లేదనే అభిప్రాయన్ని వ్యక్తం చేశారు బండారి లక్ష్మారెడ్డి. ఎమ్మెల్యే గా గెలిచిన వెంటనే నియోజకవర్గ ప్రజలకు మరింత చేరువ కావాలనే తపనతో గన్ మెన్ లను తరిస్కరించి ప్రజా సవేలక్ష్యంగా ముందుకు వెళ్తానని చెప్పడం అభినందనీయమని పలువురు ప్రశంసిస్తున్నారు.

## హ్యాట్రిక్ లీడర్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



తెలంగాణ వీణా, దుండిగాల్ : కుత్బుల్లాపూర్ ప్రజల ఆమోదంతో ముచ్చటగా మూడవసారి హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ నీ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు శుభాకాంక్షలు తెలిపిన వారిలో పలువురు కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు,కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి నగర్ లో కారు బీభత్సం


తెలంగాణ వీణా,బాచుపల్లి ప్రగతి నగర్ లోని మిథిల నగర్ కమాన్ వద్ద కారు బీభత్సం అతిగా మద్యం సేవించి కార్ నడిపి బైక్ పై వెళుతున్న ఇద్దరినీ వేగంగా ఢీకొన్న కారు అదుపుతప్పి మల్టీ పడడం జరిగింది.ఇరువురికి తీవ్ర గాయాలు ఆస్పత్రికి తరలింపు.






# గాంధీ భవన్ లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు





తెలంగాణ వీణ, కాప్రా: కాంగ్రెస్ పార్టీ విజయం సాధించటం పట్ల గాంధీ భవన్ లో దళిత విభాగం అధ్యక్షులు నగరిగారి ప్రీతం అధ్వర్యంలో తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన సందర్భంగా స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు, ఈ సందర్బంగా ప్రీతం, పత్తి కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని ప్రజలకు ఇకనుండి అంత మంచే జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిన్నారెడ్డి, మేడ్చల్ జిల్లా యస్సీ విభాగం అధ్యక్షులు పత్తి కుమార్, హైదరాబాద్ చైర్మన్ అచ్యుత్ రమేష్ బాబు, రంగారెడ్డి జిల్లా యస్సీ విభాగం చైర్మన్ బర్రె రాజ్ కుమారు, రాజేశ్వర్, పృధ్వీ రాజ్, జిల్లా సలహాదారులు పిజి సుదర్శన్, శ్యామ్ సుందర్, మేడ్చల్ జిల్లా వైస్ చైర్మన్ మధు మోహన్, కన్వీనర్ ముఖేందర్, మధు, సాయి, ప్రశాంత్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సంబరాలు





తెలంగాణవీణ, ఉప్పల్ ; కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడంతో ఆర్టీసీ కార్మికులు సంబరా లు చేసుకున్నారు. హైదరాబాద్‌లోని కుషాయిగూడ డిపో వద్ద రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. మేనిఫెస్టోలో తమ సమస్యలు ప్రస్తావించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని కార్మికులు ప్రశంసించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తం గా ఆర్టీసి కార్మికులు అందరూ కాంగ్రెస్ గెలుపు కృషి చేశారన్నారు. మ్యానిఫెస్టోలో ఆర్టీసి కార్మికుల సమస్యలు ప్రస్తావించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. కేసీఆర్ కు ఆర్టీసి కార్మికుల ఉసూరు తకిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న తమ సమ స్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశా రు. కార్యక్రమంలో వెల్ఫేర్ బోర్డ్ సభ్యులు నరసింహ రావు, కే ఆర్ చారీ, సునీత, సుధ, యాకూబ్ రాజ్, భూమయ్య, రహీముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# కూలిన శిక్షణా విమానం

## ఇద్దరు ఎయిర్ ఫోర్స్ పైలెట్లు మృతి!



తెలంగాణ వీణ, మెదక్: శిక్షణా విమానం కూలిన ఘటన మెదక్ జిల్లా తుప్రాన్ పరిధిలోని రావెల్లి గ్రామం శివారు లో చోటుచేసుకుంది. సోమవారం ఉదయం 8:30 గంటలకు భారీ శబ్దం రావడంతో స్థానికులు వెళ్లి చూడగా అప్పటికే కూలిన విమానంలో మంటలు చెలరేగాయి. స్థానికులు సమాచారం అందించగా పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు . కూలిన విమాణంలో ఓ శిక్షకుడు, ట్రైనీ ఉన్నారని సమాచరం. వారిద్దరూ ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయారని తెలుస్తుంది. మెదక్ జిల్లాలోని ఎయిర్ ఫోర్స్ సెంటర్ నుంచి ట్రైనింగ్ నిమిత్తం గాల్లోకి ఎగిరిన పిలాటియస్ పీసీ 7 ఎంకే శ్రేణి విమానం కొద్ది సేపటికే కూలిపోయింది. విమానం కూలిపోయిన ఘటనను ఎయిర్‌ఫోర్స్ అధికారికంగా ప్రకటించి,ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించింది.



## నిప్పులు కక్కిన 'మౌంట్ మరాపి' అగ్నిపర్వతం
# 11 మంది మృత్యువాత

తెలంగాణ వీణ, జనరల్: పసిఫిక్ 'రింగ్ ఆఫ్ ఫైర్' జోన్ లో ఉన్న ఇండోనేషియాలో అత్యధికంగా 130 క్రియాశీలక అగ్నిపర్వతాలు ఉన్నాయి. వీటిలో మౌంట్ మరాపి రెండో అత్యంత ప్రమాదకర అగ్నిపర్వతంగా భావిస్తారు. అలాంటి మౌంట్ మరాపి వాల్కనో ఆదివారం నాడు నిప్పులు కక్కింది. ఈ అగ్నిపర్వతం విస్ఫోటనం చెందడంతో ఆకాశంలోకి 3 కిలోమీటర్ల ఎత్తున బూడిద ఆవరించింది. అగ్నిపర్వత శకలాలు సమీప గ్రామాలపై పడ్డాయి. కాగా ఈ ఘటనలో 11 మంది పర్వతారోహకులు మృతిచెందినట్లు సమాచారం.అయితే మొత్తం 26 మందితో కూడిన పర్వతారోహకుల బృందంలో చాలా మంది గల్లంతయ్యారని అంచనా వేసిన అధికారులు సహాయక చర్యలు చేపట్టి ఈ బృందంలో ముగ్గురిని కాపాడగలిగారు. మౌంట్ మరాపి ఎలాంటి ముందస్తు సంకేతాలు లేకుండా బద్దలవడంతో ప్రాణనష్టం జరిగినట్టు భావిస్తున్నారు. కాగా, ఈ అగ్నిపర్వతం నుంచి 3 కిలోమీటర్ల దూరాన్ని నిషిద్ధ ప్రాంతంగా ప్రకటించారు.

## మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి అభినంధనలు తెలిపిన నేతలు



తెలంగాణవీణ, కీసర ; అసెంబ్లీ ఎన్నికలలో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఘన విజయంసాధించన సందర్భంగా నాగారం మున్సిపల్ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి, పలువురు నాయకులు ఎమ్మెల్యే నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు పైళ్ల మల్లారెడ్డి, చెంది శ్రీనివాస్, కమ్మంపాటి యాకయ్య, ఉచిడి అంజన్ రెడ్డి, సారా బాలరాజ్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటెలిజెన్స్ ఓఎస్డీ ప్రభాకర్ రావు రాజీనామా

తెలంగాణ వీణ, హైదరాబాద్: తెలంగాణలోని స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ లో గల యాంటీ నక్సల్ ఇంటెలిజెన్స్ విభాగానికి ప్రత్యేక అధికారి, సీఎం కేసీఆర్‌కు సన్నిహితుడు అయిన మాజీ ఐపీఎస్ ఆఫీసర్ టీ ప్రభాకర్ రావు మూడేళ్ల క్రితం పదవీ విరమణ చేసి, ఆ తర్వాత ఇంటెలిజెన్స్ ఓఎస్డీగా కొనసాగుతున్నారు. కాగా , కొంత కాలం క్రితం ఓఎస్డీ ప్రభాకర్ రావుపై పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మండిపడ్డారనీ, ప్రతిపక్ష నాయకుల ఫోన్‌లను టాప్ చేస్తున్నారనీ ఆరోపించిన విషయం తెలిసిందే. అయితే తాను అధికారం లోకి వచ్చిన తర్వాత తీవ్ర పరిణామాలను అనుభవిస్తావని రేవంత్ రెడ్డి హెచ్చరించారని, పైగా ఇప్పుడు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కూడా ఓడిపోవడంతో తన పదవికి రాజీనామా చేశారు ప్రభాకర్ రావు. ఇదిలా ఉండగా ఇప్పటికే ట్రాన్స్ కో, జెన్ కో సీఎండీ డీ ప్రభాకర్ రావు తన పదవికి రాజీనామా చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి కూడా తన పదవి నుంచి వైదొలిగారు.



## ముంచుకొస్తోన్న తుఫాన్..
# అప్రమత్తంగా ఉండండి

**ఆసరాగా నిలవండి**
**టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**





తెలంగాణ వీణ, అమరావతి : ఏపీకి మిచౌంగ్ తుఫాన్ ముప్పు పొంచి ఉందని విపత్తుల సంస్థ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, సహాయకచర్యల్లో టిడిపి నేతలు`కార్యకర్తలు పాల్గొనాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మిచౌంగ్ తుఫాన్ తీవ్రత దృష్ట్యా యువగళం పాదయాత్రకి విరామం ప్రకటించానని తెలిపారు. విపత్తుల సంస్థ జారీ చేసే హెచ్చరికలు ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూ జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సురక్షిత ప్రదేశాలలో ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో బయటకు రావొద్దని కోరారు. అత్యవసర పరిస్థితులలో ఉపయోగపడేలా మొబైల్ ఫోన్లు చార్జింగ్ ఉంచుకోవాలని, శిథిల భవనాలలో అస్సలు ఉండొద్దని హెచ్చరించారు. టిడిపి కేడర్ స్వచ్ఛందంగా తుఫాన్ సహాయక చర్యలు చేపట్టాలని, ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

# అమర జవాన్లకు నివాళులు

తెలంగాణ వీణ, విశాఖపట్నం : నననననననేవీ డే వేడుకల్లో భాగంగా విశాఖ బీచ్ రోడ్లోని 1971 యుద్ధ విజయ స్థూపం వద్ద అమర జవాన్లకు తూర్పు నావికాదళం నివాళులు అర్పించారు. అమర్ జవాన్ జ్యోతి ముందు పుష్పగుచ్ఛాలు ఉంచి వారి త్యాగాలు గుర్తు చేసుకు న్నారు.నావి కాదళాధిపతి రాజేష్ పెందేకర్ ఆయ నతో పాటు జిల్లా కలెక్టర్ మల్లికార్జున రావు నేవీ సిబ్బంది నివాళులర్పించా రు.ఈ సందర్భంగా అమర వీరుల త్యాగాలను స్మరించుకున్నారు.

# అందరికీ అండగా ఉంటాం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్**




తెలంగాణ వీణ, మంథని : ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆదరించి అత్యధిక మెజారిటీతో 5వ సారి ఎమ్మెల్యేగా గెలిపించిన మంథని మండల ప్రజలకు, నాయకులకు,కార్యకర్తలకు,కాంగ్రెస్ పార్టీ అభిమానులకు.అన్ని అనుబంధాల సంఘాల నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నమని కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, మంథని ఎంపీపీ కొండా శంకర్ అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంథని మండలంలో దుద్దిల్ల శ్రీధర్ బాబు ని భారీ మెజారిటీతో ఎమ్మెల్యే గా గెలిపించడంలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు,నాయకులకు తోడు ఉంటామన్నారు. మన మంథని మండలంలో 4786 మెజారిటీ వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అందరికీ ఎల్లప్పుడూ కష్టసుఖాల్లో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో మంథని అసెంబ్లీ ఎన్నికల మీడియా కన్వీనర్ ఇనుముల సతీష్, మండల, పట్టణ ప్రచార కమిటీ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు, కుడుదుల వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షులు నూకల బానయ్య ,మంథని టౌన్ అధ్యక్షులు పోలు శివ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్,, వైస్ ఎంపీపీ స్వరూప్ రెడ్డి,ఎంపిటిసిలు ప్రభాకర్ రెడ్డి, రాజయ్య , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్ లు పాల్గొన్నారు.

# తుమ్మ ముల్లు కదా? బాగా గుచ్చుకుందా కెసిఆర్?

**తుమ్మల నాగేశ్వరరావు**



తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణలో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్, కేసీఆర్పై సెటైర్లు, కౌంటర్లు వేస్తున్నారు.గతంలో గులాబీ బాస్ తమపై చేసిన విమర్శలకు గెలుపుతో స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తు?న్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ నుండి వెళ్లి కాంగ్రెస్ పార్టీలో గెలిచిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కేసీఆర్పై సెటైర్ వేశారు. తుమ్మ ముళ్లు బాగా గుచ్చుకున్నట్లేనా అంటూ కేసీఆర్ ఉద్దేశిస్తూ తుమ్మల సోమవారం ఎక్స్లో పోస్ట్ చేశారు. తుమ్మల పోస్ట్పై నెటిజన్లు రకరకాలుగా స్పంది స్తున్నారు. కాగా, ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం జిల్లాలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాధ సభలో కేసీఆర్ తుమ్మలపై సెటైర్లు వేశారు. ఖమ్మం ప్రజలకు పువ్వాడ పువ్వులు కావాలా.. తుమ్మల తుప్పలు కావాలా..? ఎన్నికల్లో తుమ్మలను గెలిపిస్తే మీకు తుమ్మ ముళ్లు గుచ్చుకుంటాయని కేసీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ తరుపున ఖమ్మం నుండి బరిలోకి దిగన తుమ్మల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ పై 40 వేల ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు.

## జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడు, నల్లజాతి సూరీడు,
# భారతరత్న నెల్సన్ మండేలా

**నేడు ఆయన వర్ధంతి**



తెలంగాణ వీణ, హైదరాబాద్ : జాతి వివక్షకు వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో జరిగిన ఒక మారణకాండకు సంబంధించి 27 సంవత్సరాలపాటు ''రోబెన్'' అనే ద్వీపంలో జైలు శిక్షను అనుభవించిన మండేలా, 20వ శతాబ్దపు అత్యంత సుప్రసిద్ధులైన ప్రపంచ నాయకులలో ఒకరిగా గుర్తింపు పొందారు. దీంతో ఆయన, జాతి వివక్షకు వ్యతిరేకంగా జరిపే పోరాటాలకు, వర్ణ సమానతకు ఒక సంకేతంలాగా నిలిచారు. జీవిత వివరాలను చూస్తే... నెల్సన్ రోలిహ్లాహ్లా మండేలా, దక్షిణాఫ్రికా దేశ మాజీ అధ్యక్షుడు. కేప్ ప్రాంతంలోని ఉమటా జిల్లా, మవెజో అనే ఊర్లో 1918, జూలై 18వ తేదీన ఈయన జన్మించారు. దక్షిణాఫ్రికాకు పూర్తి స్థాయి ప్రజాస్వామ్యంలో ఎన్నికైన మొట్టమొదటి నాయకుడిగా ఈయన కీర్తి గడిరచారు. అధ్యక్షుడు కాకమునుపు ఇతను జాతి వివక్ష వ్యతిరేఖ ఉద్యమకారుడిగా, ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్కు, దానికి సాయుధ విభాగం అయిన ''ఉంకోంటో విసిజ్వే''కు అధ్యక్షుడిగా పనిజేశారు.ఫిబ్రవరి 11, 1990లో జైలునుండి విడుదల అయిన తరువాత నెల్సన్ మండేలా రాజకీయంగా తన లక్ష్యాన్ని సాధించడానికి, దేశంలో నెలకొన్న జాతి వైర్యాన్ని నివారించడానికి, అందరి మధ్య సయోధ్య పెంచడానికి కృషి చేశారు. తన పూర్వపు శత్రువులనుండి కూడా ప్రశంసలు అందుకొన్నారు. వందకు పైగా అవార్డులు, సత్కారాలతో వివిధ దేశాలు, సంస్థలు ఈయనను గౌరవించాయి. వాటిలో 1993లో లభించిన నోబెల్ శాంతి బహుమతి ముఖ్యమైనది. స్వదేశంలో మండేలాను ''మదిబా'' అని వారి తెగకు సంబంధించిన గౌరవసూచకంతో పిలుస్తుంటారు.జాతిపిత మహాత్మా గాంధీ బోధించిన శాంతియుత విధానాలు, అహింస, శత్రువును సంస్కారయుతంగా ఎదుర్కొనే పద్ధతి తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని మండేలా చాలాసార్లు వెల్లడిరచారు. భారత దేశం కూడా మండేలాను ''జవహర్లాల్ నెహ్రూ అంతర్జాతీయ సయోధ్య బహుమతి''తో సత్కరించింది.అలాగే... 1990లో భారత ప్రభుత్వం మండేలాకు మనదేశపు అత్యున్నత పురస్కారం అయిన భారతరత్నను ప్రకటించింది. మన దేశం నుంచి ఆయనకు ఎంతో గౌరవం లభించిందన్న దానికి నిదర్శనంగా అనేక విగ్రహాలు కూడా చాలాచోట్ల నెలకొల్పబడ్డాయి. కొన్ని కూడళ్ళకు, రోడ్లకు మండేలా పేరు పెట్టారు. ఢల్లీలో కూడా ఆయన పేరుతో ఒక ''నెల్సన్ మండేలా రోడ్'' ఉంది.అదలా ఉంచితే... 1994లో మండేలా తన 77 సంవత్సరాల వయసులో అధ్యక్ష పదవిని చేబట్టి ఆ పదవిని అలంకరించిన వారిలో అతి పెద్ద వయస్కుడయ్యారు. రెండవసారి మరలా ఎన్నికల్లో పోటీ చేయరాదని నిశ్చయించుకున్న ఆయన, 1999లో పదవీ విరమణ చేశారు. జూలై 2001లో ఆయనకు ప్రోస్టేట్ క్యాన్సర్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ కావడంతో, రేడియేషన్ వైద్యం చేశారు.తన పదవీ విరమణ తరువాత ఎయిడ్స్ వ్యాధి నివారణకు మండేలా విశేషంగా కృషి చేశారు. ఆ తరువాత జూన్ 2004లో తాను రాజకీయ జీవితం నుండి విరమించుకుని, అధికంగా కుటుంబంతో గడపాలని అనుకుంటున్నట్లు మండేలా ప్రకటించారు. అయితే ఆయన పూర్తిగా సమాజం నుంచి దూరం కాలేదుగానీ, 2003 తరువాత తన సాంఘిక కార్యక్రమాలను బాగా తగ్గించుకున్నారంతే..!కొంత కాలంగా తీవ్ర శ్వాసకోశ సంబంధ అస్వస్థతతో బాధపడుతూ 2013 డిసెంబర్ 5 న 20:50 (దక్షిణాఫ్రికా ప్రాంతీయ సమయం) కగంటలకు జోహెన్స్ బర్గ్ లో మరణించారు. వివిధ దేశాలనుండి సుమారుగా 90 మంది ప్రతినిధులు ఆయన అంత్యక్రియలకు హాజరు అయ్యారు.

# నేడు అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం

తెలంగాణ వీణ, హైదరాబాద్ : అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం (వాలంటీర్స్ దినోత్సవం) ప్రతి సంవత్సరం డిసెంబరు 5వ తేదీన నిర్వహించబడుతుంది. ప్రపంచవ్యాప్తంగా శాంతి, అభివృద్ధిలకు మద్దతుగా వాలంటీరిజాన్ని మెరుగుపరచడంతోపాటు... కష్టాల్లో ఉన్నవారిని ఎలాంటి లాభాపేక్ష లేకుండా రక్షించేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న వారందరి సేవను గుర్తించుకునేందుకు ఈ దినోత్సవం జరుపబడుతుంది.ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 1985, డిసెంబర్ 17 తేదీన చేసిన 40/212 తీర్మానంలో ప్రతి సంవత్సరం డిసెంబరు 5వ తేదీన స్వచ్ఛంద దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించింది. ఐక్యరాజ్య సమితి ఇందులో కీలకపాత్ర పోషిస్తుండగా, రెడ్క్రాస్, స్కౌట్స్ అండ్ గైడ్స్, వంటి అనేక ఎన్జిఒ సంస్థలు ఈ స్వచ్ఛంద సేవకు తమవంతు సహకారాన్ని అందిస్తున్నాయి.దాదాపు 130 దేశాల్లో 86 ఫీల్డ్యూనిట్లతో ఐక్యరాజ్య సమితి వాలంటీర్ల సంఘం ఏర్పాటయింది. ఐక్యరాజ్య సమితి గుర్తించిన 7700 మంది వాలంటీర్లు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ ఏం జరిగినా అక్కడికి వెళ్ళి సేవలను అందిస్తారు. అంతేకాకుండా 2000వ సంవత్సరం నుండి ఐక్యరాజ్య సమితి ఆన్లైన్ వాలంటీర్ల విభాగం కూడా అందుబాటులోకి వచ్చింది. ఈ విభాగంలో ఫ్రెంచ్, స్పానిష్, ఇంగ్లీషు భాషల్లో ఆన్లైన్లో సేవలందించే వాలంటీర్లు పనిచేస్తారు. ఐక్యరాజ్య సమితి 1997, నవంబరు 20వ తేదీన జరిపిన జనరల్ అసెంబ్లీలో ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ కు జపాన్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదన మేరకు 52/17 తీర్మానంతో 2001వ సంవత్సరం అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవంగా ప్రకటించబ డిరది.1 3కూలిన వైమానిక శిక్షణా విమానం మెదక్ మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధి రావెల్లి శివారులో దుండిగల్ ఎయిర్పోర్ట్ కు సంబంధించిన శిక్షణ విమానం సోమవారం తెల్లవారుజామున కూలిపోయింది. కూలిపోయిన విమానం పూర్తిగా కాలిపోవడంతో అందులో ఎంతమంది ఉన్నారు అన్న విషయం ఇంకా తెలియడం లేదు





# రాజస్థాన్‌లో 30 ఏళ్ల ఆనవాయితీయే

తెలంగాణ వీణ, జైపూర్ : రాజస్తాన్ విషయానికొస్తే ఇక్కడ గడిచిన 30 ఏళ్లుగా అట్టు తిరగేసినట్లు ప్రజలు తీర్పు ఇస్తున్నారు. అంటే ఐదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటే మరో ఐదు సంవత్సరాలు బీజేపీ అధికారంలోకి వస్తుంది. ఇలాంటి రాజకీయాలు తమిళనాడులో చూడొచ్చు. ఐదేళ్లకంటే ఎక్కువ కాలం ఏ పార్టీ అధికారంలో కొనసాగే పరిస్థితి లేదు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉంది. అశోక్ గెహ్లాట్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. ఈ ఐదేళ్ల కాలంలో తాము ప్రవేశపెట్టిన సంక్షేమమే తమను గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అలాగే ముప్పైఏళ్ల ఆనవాయితీకి గండికొట్టి మరోసారి కాంగ్రెస్ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని చెప్పారు.కానీ వీటన్నింటికీ తెరదించుతూ ప్రజలు బీజేపీకే పట్టం గట్టినట్లు తెలుస్తోంది. ఉదయం కౌంటింగ్ ప్రారంభమైన మొదటి రౌండు మినహా కాంగ్రెస్ ఎక్కడా ఆధిక్యంలో కనిపించడం లేదు. ఇప్పటికీ బీజేపీ 114 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. కాంగ్రెస్ 71 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఇతరులు కూడా తమ ప్రాభవాన్ని చూపిస్తున్నారు. దీంతో కాంగ్రెస్ విజయం ఖాయంగా కనిపిస్తోంది. దాదాపు అన్ని రౌండ్లు పూర్తైనట్లు కనిపిస్తోంది. మిగిలిన రౌండ్లలో కాంగ్రెస్ ఆధిపత్యం చేపించినప్పటికీ పెద్దగా ప్రయోజనం ఉండకపోవచ్చు అని విశ్లేషకులు భావిస్తున్నారు.బీజేపీకి విజయం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. ఒకవేళ ప్రస్తుతం ఉన్న ఆధిక్యంలో నుంచి బీజేపీ కొంత తగ్గినా మ్యాజిక్ ఫిగర్ 101 ఎప్పుడో దాటేసింది. దీంతో బీజేపీ శ్రేణుల్లో తమ గెలుపుపై ఎలాంటి భయంలేకుండా సంబరాలు చేసుకుంటున్నారు. పలువురు కేంద్ర మంత్రులు కూడా స్పందిస్తూ మోదీ హవా రాజస్తాన్లో కొనసాగుతుందని చెప్పారు. ఒకవేళ అంతటి క్లిష్టమైన పరిస్థితులే తలెత్తితే ఇతరుల నుంచి గెలిచిన ఇండిపెండెంట్లను తమ పార్టీలోకి ఆహ్వానించి ప్రభుత్వాన్ని సులభంగా ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుందని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా ఐదు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మూడు రాష్ట్రాల్లో తన ఆధిపత్యాన్ని నిలుపుకోగలిగింది. దీని ప్రభావం రానున్న లోక్సభ ఎన్నికల్లో ఖచ్చితంగా పడుతుందని చెప్పక తప్పదు.

**రాజస్థాన్ సీఎం రేసులో జైపూర్ యువరాణి**


మొత్తం 199 స్థానాలకు ఎన్నికలు జరగ్గా 115 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. కాంగ్రెస్ కేవలం 67 స్థానాలకే పరిమితమైంది. ఇక రాజస్థాన్లోని విద్యాధర్ నగర్ అసెంబ్లీ స్థానంలో బీజేపీ అభ్యర్థి, రాజ్సమండ్ పార్లమెంటు సభ్యురాలు దియా కుమారి ఘన విజయం సాధించారు. ఆమె తన ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి సీతారాం అగర్వాల్పై ఏకంగా 71,368 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా మాట్లాడిన దియా కుమారి రాజస్థాన్తో సహా ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్లలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ విజయానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజనే కారణమన్నారు. 'మోదీ మాయాజాలం' ఈ రాష్ట్రాల్లో బాగా ప్రతిధ్వనించిందని, కాషాయ పార్టీని అధికారం వైపు మళ్లించిందని ఆమె ఉద్ఘాటించారు. 'ఈ విజయం క్రెడిట్ ప్రధాని మోడీ, అమిత్ షా జీ, ఏఖ నడ్డా జీ, రాష్ట్ర నాయకులు, పార్టీ కార్యకర్తలందరికీ చెందుతుంది. రాజస్థాన్తో పాటు ఛత్తీస్గఢ్లో కూడా మోడీ జీ మ్యాజిక్ బాగా పనిచేసింది. రాష్ట్రంలో సుపరిపాలన, అభివృద్ధిని అందిస్తాం.. రాష్ట్రంలో ఇప్పుడు శాంతిభద్రతలు కనిపిస్తాయి. సీఎం ఎవరనేది పార్టీ అగ్రనాయకత్వం నిర్ణయిస్తుంది' అని దియా కుమారి తెలిపారు.రాజస్థాన్ ముఖ్యమంత్రి రేసులో మాజీ సీఎం వసుంధర రాజేతో పాట జైపూర్ రాజకుటుంబానికి చెందిన దియా కుమారి పేరు కూడా బాగా వినిపిస్తోంది. జైపూర్ను పాలించిన ఆఖరి మహరాజు మాన్ సింగ్ ఎఎ మనవరాలైన దియాకుమారి ఢల్లీ, ముంబై, జైపూర్లో విద్యాభ్యాసం చేశారు. లండన్ స్కూల్ ఆఫ్ ఆర్ట్సలో ఆమె ఫైన్ ఆర్ట్స చదివారు. గ్రాడ్యుయేట్ డిప్లొమా పూర్తి చేశారు. ఫిలాసఫీలో ఆమె డాక్టరేట్ అందుకున్నారు. 2013లో బీజేపీలో చేరిన దియా కుమారి.. అదే ఏడాది సవాయ్ మాధోపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందారు. 2019 సాధారణ ఎన్నికల్లో రాజ్సామండ్ నుంచి ఎంపీగా పోటీచేసిన దియాకుమారి సుమారు ఐదున్నర లక్షల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఇప్పుడు ఎంపీగా కొనసాగుతూనే అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచారు. ఘన విజయం సాధించి ఏకంగా ముఖ్యమంత్రి రేసులో నిలిచారు.



# తుఫాను సహాయక చర్యలపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి

**రైతులకు నష్టాన్ని నివారించేలా**
**తక్షణ చర్యలు చేపట్టాలి**
**టీడీపీ జాతీయ అధ్యక్షులు**
**నారా చంద్రబాబు నాయుడు**

తెలంగాణ వీణ, అమరావతి : రాష్ట్రంపై మిచౌంగ్ తుఫాను ప్రభావం తీవ్రంగా ఉంటుందనే సమాచారం ఆందోళన కలిగిస్తోందని...ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సూచించారు. తుఫాను కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని....ఈ నేపథ్యంలో పక్కా ప్రణాళిక ద్వారా అన్నదాతలకు నష్టం జరగకుండా చూడాలని చంద్రబాబు ప్రభుత్వాన్ని కోరారు. గతంలో అకాల వర్షాల కారణంగా ధాన్యం రైతులు తీవ్రంగా నష్టపోయినా...ప్రభుత్వం తగు రీతిలో స్పందించ లేదని అన్నారు. ధాన్యం కోనుగోలులో రకరకాల ఆంక్షలతో ఇప్పటికే రైతులు ఇబ్బంది పడుతున్నారని...సమస్య వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పంట చేతికి వచ్చే సమయంలో తుఫాను అన్నదాతలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని....ధాన్యం కొనుగోలులో ఆంక్షలు తొలగించాలని అన్నారు. తుఫాను బాధిత ప్రజల కోసం షెల్టర్లు, అవసరమైన ఆహారం అందించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని చంద్రబాబు కోరారు. సాయం చేయం డి:`పార్టీ కార్యకర్తలకు పిలుపుతెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, నేతలు తుఫాను బాధితులకు అండగా నిలవాలని చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారు. పలు జిల్లాలపై తుఫాను ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉంది...బాధిత వర్గాలకు అండగా ఉండాలని, చేతనైన సాయం చేయాలని చంద్రబాబు నాయుడు పార్టీ నేతలు, కార్యకర్తలను కోరారు.








## 'యష్ 19'కి రంగం సిద్ధం




కె.జి.యఫ్ 1, కె.జి.యఫ్ 2 చిత్రాలతో బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేసిన రాకింగ్ స్టార్ యష్.. పాన్ ఇండియా స్టార్‌గా అవతరించారు. సినిమా సక్సెస్‌లో నటనకే పరిమితం కాకుండా గొప్ప చిత్రాన్ని రూపొందించటంలో, బహుముఖ ప్రతిభతో సినిమాను సక్సెస్ చేయించటం యష్ ఇన్‌వాల్వ్‌మెంట్ గురించి అందరికీ తెలిసిందే. కె.జి.యఫ్ చాప్టర్ 2 బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత యష్ నెక్స్ట్ సినిమా కోసం ఏడాదిపాటు సైలెంట్‌గా వెయిట్ చేశారు. యష్ నెక్స్ట్ మూవీ ఎలా ఉంటుందో నని అందరిలోనూ ఆసక్తి పెరిగిన నేపథ్యంలో తనపై నమ్మకంతో ఎదురు చూస్తోన్న కోట్లాది మంది అభిమానుల కోసం బెస్ట్ ఔట్ పుట్ ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. ఎట్టకేలకు సైలెన్స్‌కి బ్రేక్ ఇస్తూ యష్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్‌కి సంబంధించిన బిగ్ అనౌన్స్‌మెంట్ ఇవ్వటానికి సిద్ధమవుతున్నారు. ఈ విషయం తెలియగానే ఆయన అభిమానుల్లో ఇండస్ట్రీ వర్గాలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాయి. యష్ 19 అనే వర్కింగ్ టైటిల్‌తో ..యష్ తన తదుపరి సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటనకు ముహూర్తాన్ని ఖరారు చేశారు. యష్, నిర్మాణ సంస్థ కెవిఎన్ ప్రొడక్షన్స్‌తో కలిసి సోషల్ మీడియా వేదికగా యష్ 19 టైటిల్‌ను డిసెంబర్ 8, 2023 ఉదయం 9 గంటల 55 నిమిషాలకు ప్రకటించ నున్నట్లు తెలిపారు.భారీ యాక్షన్ థ్రిల్లర్‌తో సెన్సేషన్ క్రియేట్ చేసిన యష్ తదుపరి సినిమాను ఎలా చేయాలనే దానిపై చాలా ఆలోచించి అందరికీ నచ్చేలా అన్ని ఎలిమెంట్స్ ఉన్న కథాంశంతో ముందుకు రావటానికి సిద్ధమయ్యారు. ఆసక్తికరమైన విషయమేమంటే యష్ తదుపరి సినిమాను అనౌన్స్ చేసే క్రమంలో తన సోషల్ మీడియా డీపీని లోడిరగ్ అంటూ మార్చుకోవటం విశేషం. రాకింగ్ తన ప్రొఫైల్ పిక్చర్‌ను ఇలా మార్చటం సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది. ఇప్పుడు యష్ 19 అంటూ నెంబర్ వన్ స్థానంలో ట్రెండిరగ్ అవుతుంది. దీన్ని బట్టి చూస్తుంటే యష్ 19పై ఉన్న అంచనాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ఈ ప్రకటన కోసం అందరూ ఎంతో ఎగ్జయిట్‌మెంట్‌తో ఎదురు చూస్తున్నారనటంలో సందేహం లేదు.

## శ్రీవారి సేవలో న్యాచురల్ స్టార్ నాని



తిరుమల శ్రీవారిని న్యాచుర ల్ స్టార్ నాని దర్శించుకున్నారు.. ఇవా ళ వేకువజామున సుప్రభాత సేవలో పాల్గొన్న అనంతరం స్వామి వారి నైవేద్య విరామ సమయంలో నాని స్వామి వారి సేవలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు.. దర్శనంతరం ఆలయ రంగనాయకులు మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.. అనంతరం ఆలయ వెలుతులకు వచ్చిన న్యాచురల్ స్టార్ నానితో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఉత్సాహం చూపించారు.. ముందుగా అలిపిరి నడక మార్గం ద్వారా తిరుమలకు చేరుకున్న నాని, నిన్న రాత్రి తిరుమలలో బస చేసారు.. న్యాచురల్ స్టార్ నాని నటించిన నూతన సినిమా "హ్హ్తి నాన్న" సినిమా విడుదల నేపథ్యంలో స్వామివారిని ఆశీర్వాదం అందుకుని, మొక్కులు చెల్లించుకున్నారు..

## 'హాయ్ నాన్న' ఎమోషనల్ విజువల్ ట్రీట్

నేచురల్ స్టార్ నాని హోల్సమ్ ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్న'. వైర ఎంటర్‌టైన్‌మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందిన ఈ చిత్రంతో శౌర్యువ్ దర్శకునిగా పరిచయం అవుతున్నారు. ఇందులో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శ్రుతి హాసన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. బేబీ కియారా ఖన్నా మరో కీలక పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రాన్ని మోహన్ చెరుకూరి (అపఠ), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై భారీ అంచనాలని పెంచాయి. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'హాయ్ నాన్న' డిసెంబర్ 7న గ్రాండ్ గా విడుదలౌతుంది. ఈ నేపధ్యంలో హీరోయిన్ మృణాల్ ఠాకూర్ చిత్ర విశేషాలని పంచుకున్నారు.

సీతారామం తర్వాత మీపై ప్రేక్షకుల్లో చాలా అంచనాలు ఏర్పడ్డాయి కదా.. 'హాయ్ నాన్న' సినిమా చేయడానికి మీకు స్ఫూర్తిని ఇచ్చిన అంశం ఏమిటి ? సీతారామం తర్వాత ప్రేక్షకులు ఇంకా వైవిధ్యమైన పాత్రల్లో చూడాలనుకుంటున్నారు. ఖచ్చితంగా వారందరినీ అలరించాలి. అందుకే నా మనసుకు దగ్గరైన పాత్రలు, సినిమాలు చేయడంపై దృష్టి పెట్టాను. సీతారామం తర్వాత ప్రేక్షకుల్లో ఖచ్చితంగా అంచనాలు వుంటాయి. హాయ్ నాన్న చేయడనికి ప్రధాన కారణం కథ. 'హాయ్ నాన్న' చాలా అద్భుతమైన కథ. తెరపై విరాజ్, యష్ణ ప్రయాణాన్ని చూసిన ప్రేక్షకులు ఖచ్చితంగా వారితో ప్రేమలో పడిపోతారు.

సీతారామం, హాయ్ నాన్న ..ఈ రెండు కూడా ఎమోషన్ పై నడిచే సినిమాలే కదా.. పాత్రల్లో వుండే వైవిధ్యం ఏమిటి ?

సీతారామం, హాయ్ నాన్న.. దేనికవే ప్రత్యేకమైన చిత్రాలు. సీతారామం 60, 70దశకంలో జరిగే కథ. హాయ్ నాన్న నేటితరాన్ని ప్రతిబింబించే కథ. ఇందులో నా పాత్ర కూడా న్యూ ఏజ్ అమ్మాయిగా వుంటుంది. నా పాత్రలో అన్ని ఎమోషన్ వున్నాయి. యష్ణ పాత్రలో చాలా లేయర్స్ వుంటాయి. హాయ్ నాన్న హ్యూమన్ రిలేషన్స్, ఎమోషన్ ని అద్భుతంగా ప్రజంట్ చేస్తోంది. హాయ్ నాన్న అద్భుతమైన కథ. ఒక్కమాటలో చెప్పాలంటే.. డివైన్. షూటింగ్ చేస్తున్నప్పుడు అదే భావనతో నటించాను.

హాయ్ నాన్న.. ఫాదర్ నేపథ్యంలో వుండే కథ కదా... మీ ఫాదర్ తో మీకు వున్న అనుబంధం గురించి చెప్పండి ?

నాన్న గురించి ఎంత చెప్పినా తక్కువే. నా బిగ్గెస్ట్ ఇన్స్పిరేషన్ నాన్న. ఈ రోజు నేను ఇలా ఉండటానికి కారణం మా నాన్న. ఎన్ని సమస్యలు వున్నా హాయిగా నవ్వుతూ జీవితాన్ని గడపాలని నేర్పించారు. మంచి విషయాలు జరగడానికి సమయం పడుతుందని, జీవితంటే ఓర్పుతో వుండాలని చెబుతుంటారు. నాన్న నా జీవితానికి మూలస్థంభం.

నాని గారిని నేచురల్ స్టార్ అంటారు.. ఆయనతో నటించడం చాలా సులువుగా ఉంటుందని హీరోయిన్స్ చెబుతుంటారు.. మీకు ఎలా అనిపించింది?

నాని చాలా సపోర్టివ్. నటించేటప్పుడు చాలా విలువైన సలహాలు సూచనలు ఇచ్చారు. ఆయన వండర్ఫుల్ కో స్టార్. ఆయనతో నటిస్తుంటే పెర్ఫార్మెన్స్ మరింత ఎలివేట్ అవుతుంది. నాని గారితో వర్క్ చేయడం చాలా మంచి అనుభూతి. ఇందులో చాలా అద్భుతమైన పెర్ఫార్మెన్స్ వుంటుంది. మీరంతా తెరపై చూసి ఎంజాయ్ చేయాలని ఎదురుచూస్తున్నాను.

హాయ్ నాన్న పై చాలా నమ్మకంగా కనిపిస్తున్నారు ? కారణం ?

నమ్మకం వుంది. దీంతో పాటు నిజాయితీ వుంది. చాలా నిజాయితీగా పని చేశాం. ఒక ఆర్టిస్ట్ గా ఎలాంటి సినిమా చేస్తున్నామో మన మనసుకి తెలిసిపోతుంది. కథని పాత్రలని బలంగా నమ్మి అంతే నిజాయితీతో చేసిన సినిమా ఇది. నేనే కాదు.. నాని గారు, శౌర్యువ్, మా డీవోపీ షాను, సంగీత దర్శకుడు, కాస్ట్యూమ్ డిజైనర్ శీతల్ గారు ఇలా టీం అంతా చాలా నిజాయితీ పని చేసేవాళ్ళే. నాని గారు ఎంత హంబుల్ గా వుంటారో మనందరికీ తెలుసు.

దర్శకుడు శౌర్యువ్ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?

శౌర్యువ్ గారితో వర్క్ చేయడం వండర్ ఫుల్ ఎక్స్‌పీరియన్స్. కొత్త దర్శకుడితో పని చేస్తున్నామనే భావన రాలేదు. తన విజన్, అప్రోచ్ చాలా క్లారిటీగా వుంటాయి. తన క్రియేట్ చేసిన మ్యాజిక్ డిసెంబర్ 7న ప్రేక్షకులు చూస్తారు. 'హాయ్ నాన్న' విజువల్ ఎమోషనల్ ట్రీట్. తన దర్శకత్వంలో మళ్ళీ నటించాలని వుంది.

హాయ్ నాన్నలో సవాల్ గా అనిపించిన సన్నివేశం ఏమిటి ?

'హాయ్ నాన్న' లో పాట పాడటం కాస్త ఛాలెంజ్ గా అనిపించింది. ఇందులో 'అమ్మాడి' పాటలో పెర్ఫెక్ట్ గా లిప్ సింక్ చేయాలి. నేను ప్రొఫెషనల్ సింగర్ ని కాదు. ప్రతి పదాన్ని ట్యూన్ కి తగ్గట్టు లిప్ సింక్ చేయాలి. అది కాస్త సవాల్ గా అనిపించింది.

బేబీ కియారా గురించి ?

కియారా చాలా క్రమశిక్షణ గల పాప. చాలా క్యూట్. తనతో వర్క్ చేయడం చాలా మంచి అనుభూతి. సన్నివేశం, అందులో వున్న ఎమోషన్, డైరెక్షన్ చాలా బాగా అర్థం చేసుకుంటుంది. ఇందులో రాక్ స్టార్ తనే. తన పాత్ర చాలా కీలకంగా వుంటుంది. ప్రేక్షకులని హత్తుకుంటుంది.

హేషం అబ్దుల్ వహాబ్ మ్యూజిక్ గురించి ?



హాయ్ నాన్నలో మ్యూజిక్ చాలా కీలకం. హేషం అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. సమయమా, అమ్మాడి, గాజు బొమ్మ, ఓడియమ్మ .. ఇలా పాటలన్నీ సూపర్ హిట్ అయ్యాయి. ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇందులో పాటలన్నీ దేనికవే ప్రత్యేకం. హేషం తన సంగీతంతో పెర్ఫార్మెన్స్ లని మరో లెవల్ కి తీసుకెళ్ళారు. నేపథ్య సంగీతం కూడా అద్భుతంగా ఉండబోతుంది. సినిమా చూస్తున్నపుడు ప్రేక్షకుల మ్యూజిక్ ని చాలా ఎంజాయ్ చేస్తారు. ఇందులో 'అమ్మాడి' పాట ఫేవరేట్. ఆ పాటని హమ్ చేస్తూనే వుంటాను. అనంత శ్రీరామ్ గారు ఆ పాటకు చాలా అర్ధవంతమైన సాహిత్యం అందించారు.

వైర ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ హౌస్ లో వర్క్ చేయడం ఎలా అనిపించింది?

వైర ఎంటర్‌టైన్‌మెంట్ వండర్ఫుల్ ప్రొడక్షన్ హౌస్. మోహన్ గారు, విజయేందర్ రెడ్డి గారు ప్యాషనేట్ ప్రోడ్యుసర్స్. గోవా, ఊటీ. ముంబై, హైదరాబాద్ ఇలా చాలా అద్భుతమైన లోకేషన్స్ లో షూట్ జరిగింది. ఎక్కడా రాజీపడకుండా సినిమాకి కావాల్సిన ప్రతిది సమకూర్చారు. వైర ఎంటర్‌టైన్‌మెంట్ లో మరిన్ని చిత్రాలు చేయాలని వుంది.

సినిమాలతో పాటు హిందీలో వెబ్ సిరిస్ లో కూడా నటిస్తున్నారు కదా.. తెలుగు వెబ్ సిరిస్ కథలు ఏవైనా విన్నారా ?

తెలుగు, హిందీ ఈ రెండిటిని బ్యాలెన్స్ చేస్తున్నాను. అయితే వెబ్ సిరిస్ అనేది లాంగర్ ఫార్మాట్. దానికి సమయంతో పాటు భాష లో కూడా సౌకర్యం వుండాలి. ప్రస్తుతానికి నా దృష్టి తెలుగు సినిమాలపైనే వుంది.

తక్కువ చిత్రాలతోనే స్టార్ కేటగిరీలోకి వెళ్ళారు కదా. ఎలా అనిపిస్తుంది ?

ఇంకా ఎత్తుకు ఎదగాలి. ఇంకా మంచి మంచి చిత్రాలు పాత్రలు చేయాలి. ప్రేక్షకులకు నా పేరు గుర్తులేకపోయినా పర్లేదు కానీ నేను సీతగా, యష్ణగా.. ఇలా నేను చేసిన పాత్రలతో గుర్తుండిపోవాలి. దాని కోసం నిజాయితీగా కష్టపడి పని చేస్తా.

కొత్త ప్రాజెక్ట్స్ గురించిఫ్యామిలీ స్టార్ చేస్తున్నాను. అలాగే హిందీ సినిమాల షూటింగ్ జరుగుతోంది. తెలుగులో కొన్ని కథలు వింటున్నాను. మంచి కథ రావడానికి సమయం పడుతుంది.

## వివాదస్పదమయిన సంతోషం అవార్డు వేడుకలు

**స్పందించిన అల్లు అరవింద్**

గోవాలో నిర్వహించిన సంతోషం అవార్డు వేడుకలు వివాదాస్పదంగా మారాయి. వేడుకలు నిర్వహించిన తీరుపై కన్నడ మీడియా మండిపడిరది. చిరంజీవి పీఆర్వో అంటూ సురేష్ కొండేటి గురించి, టాలీవుడ్ గురించి ఇష్టమొచ్చినట్టుగా కన్నడ మీడియా వార్తలు రాసుకొచ్చింది. దీనిపై అల్లు అరవింద్ స్పందించాడు. ఓ వ్యక్తి చేసిన దానికి ఇండస్ట్రీని ఎందుకు తిడుతున్నారు.. ఆయన మా పీఆర్వో అని ఎక్కడైనా చెప్పామా? అంటూ అల్లు అరవింద్ నిలదీశాడు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధారణ మెజారిటీతో గెలిచిన సంగతి తెలిసిందే. నేడు గానీ, రేపు గానీ ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశాలున్నాయి. దీనిపై టాలీవుడ్ సీనియర్ నిర్మాత అల్లు అరవింద్ స్పందించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం సంతోషదాయకమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నామని, త్వరలోనే చిత్ర పరిశ్రమ తరఫున కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలను కలుస్తామని చెప్పారు. సినీ పరిశ్రమను ఆదుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వాలకు కొత్త కాదని పేర్కొన్నారు. ఇంతకు ముందున్న ప్రభుత్వాలు చిత్ర పరిశ్రమను ఎంతో ప్రోత్సహించాయని, ఈ ప్రభుత్వం కూడా అదే రీతిలో ప్రోత్సాహం అందిస్తుందని భావిస్తున్నామని అల్లు అరవింద్ వివరించారు.



### యానిమల్ పాప..

## హై గ్లామర్ డోస్



అయినప్పటికీ కూడా జోయా పాత్రలో త్రిప్తి రెండు సీన్స్ తోనే బాగా హైలెట్ అయ్యింది.సినిమా ఇండస్ట్రీలో మంచి గుర్తింపు అందు కోవడానికి కొన్నిసార్లు సమయం ఎక్కువగానే పడుతూ ఉంటుంది. వారికంటూ పర్ఫెక్ట్ గా సెట్ అయ్యే పాత్ర దొరికే వరకు కూడా ఎదురు చూడాల్సి ఉంటుంది. ఇక రీసెంట్ అనిమల్ సినిమాతో మంచి క్రేజ్ అందుకున్న త్రిప్తి దీమ్రిని అందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. యానిమల్ లో హీరోయిన్ రష్మిక మందన అయినప్పటికీ కూడా జోయా పాత్రలో త్రిప్తి రెండు సీన్స్ తోనే బాగా హైలెట్ అయ్యింది. ఈ బ్యూటీ కి మాత్రం ప్రస్తుతం సోషల్ మీడియాలో ఫాలోవర్ల సంఖ్య గట్టిగానే పెరుగుతుంది. సినిమాకు ముందు సినిమాకు తర్వాత అనే తరహాలో రోజురోజుకు డిమాండ్ పెరుగుతోంది. ప్రస్తుతం బాలీవుడ్ టాలీవుడ్ అని తేడా లేకుండా అన్ని వైపుల నుంచి కూడా అవకాశాలు వస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఇదే సమయంలో ఈ బ్యూటీ సోషల్ మీడియాలో తన గ్లామర్ తో యువతను మరింతగా అట్రాక్ట్ చేస్తోంది. విశాల్ ఇండియన్ టాప్ స్టైలిష్ డిజైనర్ గౌరవగుప్త ఆధ్వర్యంలో అమ్మడు ఇటీవల ఫోటోషూట్ లో పాల్గొంది. పెర్ల్ బ్రైడల్ అవుట్ ఫిట్ లో గతంలో ఇప్పుడు లేనంత అందంగా ఆమె ముస్తాబయింది.

ఇంతకుముందు ఈ బ్యూటీ బికినీలో కూడా దర్శనమిచ్చింది. కానీ ఇందులో మా త్రం అంతకు మించి అనేలా అం దంతో ఆకట్టుకుంటుంది అంటూ నెటిజన్లు పాజిటివ్ రియాక్ట్ అవుతున్నారు. త్రిప్తి రాబోయే రోజు ల్లో మాత్రం మరిన్ని కేజీ ఆఫర్లు దుకోబోతున్నట్లుగా తెలుస్తోంది. యానిమల్ సినిమాలో సెకండ్ హాఫ్ లో జోయా అనే పాత్రలో నటించిన త్రిప్తి రొమాంటిక్ సన్నివేశాల్లోనే కాకుండా ప్రేమను చూపించే ఒక క్యూట్ గర్ల్ గా కూడా చాలా హైలెట్గా కనిపించింది. తన అందంతో ఒక్కసారిగా యువతను తన సైడ్ తిప్పేసుకుంది. ఆమెకు సంబంధించిన ఫోటోలు కూడా ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. సినిమా చూసిన తర్వాత ఎక్కువగా ఈ బ్యూటీ ఎవరో అని చాలామంది సెర్చ్ కూడా చేశారు. ఇది కాంబో అంటే.. ఇక ఇంతకుముందు కూడా ఈ బ్యూటీ కొన్ని సినిమాలు చేసింది కానీ అవి ఏమీ అంతగా సక్సెస్ కాలేదు. బాలీవుడ్ లోనే ప్రస్తుతం రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నా యి. అలాగే యానిమల్ సినిమా తర్వాత మాత్రం టాలీవుడ్ ఇండస్ట్రీ నుంచి కూడా కొన్ని ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే ఒక మంచి మీడియం రేంజ్ హీరోతో అమ్మడికి సక్సెస్ అందితే మాత్రం రాబోయే రోజుల్లో టాప్ హీరోయిన్స్ కి కూడా పోటీ ఇస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

## నాని - బలగం డైరెక్టర్.. ఇది కాంబో



గతంలో ఎప్పుడూ లేనంత మాస్ ఎలిమెంట్ను టచ్ చేసిన నాని రాబోయే రోజుల్లో కూడా మరిన్ని ప్రయోగాలు చేయాలని అనుకుంటున్నాడు. నేచురల్ స్టార్ నాని తన సినిమా కెరియర్ లో ఎక్కువగా కొత్త దర్శకులతో ప్రయోగాలు చేసి బాక్సాఫీస్ వద్ద మంచి సక్సెస్ అందుకున్నాడు. రీసెంట్గా వచ్చిన దసరా సినిమా కూడా న్యూ డైరెక్టర్ తో చేయగా అతనికి 100 కోట్ల మార్కెట్ను తెచ్చిపెట్టింది. ఆ సినిమాలో నాని నటించిన విధానం కూడా ఎంతగానో ఆకట్టుకుంది. గతంలో ఎప్పుడూ లేనంత మాస్ ఎలిమెంట్ను టచ్ చేసిన నాని రాబోయే రోజుల్లో కూడా మరిన్ని ప్రయోగాలు చేయాలని అనుకుంటున్నాడు. ఇక సినిమా సినిమాకు కూడా నాని కాస్త డిఫరెంట్గా కథలు ఉండేలా జాగ్రత్త పడుతున్నాడు. ఇక డిసెంబర్ 7న రాబోతున్న హాయ్ నాన్న కూడా ఒక ప్రయోగాత్మకమైన చిత్రమే అని తెలుస్తోంది. ఇందులో కూతురు సెంటిమెంట్ తో పాటు మంచి లవ్ స్టోరీ కూడా ఉండబోతుంది. ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ లో నాని చాలా కొత్తగా అడుగులు వేస్తున్నాడు. నాని ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు కూడా ఇస్తున్నాడు. అయితే అతను బలగం దర్శకుడు గురించి కూడా స్పందించడం వైరల్ అవుతుంది. సోషల్ మీడియాలో ఒక నెటిజన్ అడిగిన ప్రశ్నకు ఈ విధంగా సమాధానం ఇచ్చాడు. ఇప్పుడు ఉన్న యంగ్ టాలెంటెడ్ దర్శకులలో ఎవరితో మీరు వర్క్ చేయాలని అనుకుంటున్నారు అని అడగగానే నాని వెంటనే బలగం దర్శకుడు వేణుతో చేయాలనే ఉంది అని తన మనసులో మాటను తెలియజేశాడు. నిజంగా నాని ఆలోచించిన విధానం చాలా గొప్పది అని చెప్పాలి. ప్రస్తుతం చాలామంది యువ దర్శకులు ఈ పోటీ ప్రపంచంలో ఉన్నప్పటికీ ప్రత్యేకంగా ఎమోషన్ను టచ్ చేసి సక్సెస్ అందుకున్న వేణుపైనే ఆయన ఫోకస్ చేసిన విధానం అందరిని అట్రాక్ట్ చేస్తోంది. ఇక ప్రయత్నం చేస్తే ఇది మాత్రం మంచి కాంబినేషన్ అవుతుంది అని అంటున్నారు. ఎలాగు దిల్ రాజు బ్యానర్ లోనే వేణు తన తదుపరి సినిమా చేయబోతున్నాడు. ఇక నానికి కూడా దిల్ రాజుతో మంచి అనుబంధమే ఉంది కావున ఈ కాంబినేషన్ ను సెట్ చేయడం కష్టమేమీ కాదు. మరి భవిష్యత్తులో వీరి కలయిక నిజమవుతుందో లేదో చూడాలి.





## ధోనీ చెప్పిన ఆ ఒక్క మాటతోనే ఇంగ్లాండ్‌పై గెలిచాం - షై హోప్



దిగ్గజ క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనీ అంతర్జాతీయ క్రికెట్‌ను వదిలిపెట్టి దాదాపు నాలుగేళ్లు అయినా క్రికెట్ ప్రపంచంలో అతనికి క్రేజ్ ఇప్పటికీ తగ్గట్లేదు. ఆఖరి ఓవర్లలో అసాధ్యమైన పరుగులు చేయాల్సిన ప్రతి సందర్భంలో అందరికీ ఇప్పటికీ గుర్తు వచ్చేది ధోనీనే. ఆ రీతిలో జట్టును విజయతీరాలకు చేర్చుతూ 'బెస్ట్ ఫినిషర్'గా నిలిచాడు ధోనీ. అయితే తాజాగా వెస్టిండీస్ కెప్టెన్ షై హోప్ మహీపై ప్రశంసల జల్లు కురిపించాడు. ఆఖరి వరకు తాను క్రీజులో నిలిచి ఇంగ్లాండ్ జట్టుపై విజయం సాధించడానికి ధోనీ చెప్పిన సలహానే కారణమని అన్నాడు.
ఇటీవల జరిగిన వన్డే ప్రపంచకప్‌నకు అర్హత సాధించడంలో కూడా విఫలమైన వెస్టిండీస్.. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో సొంతగడ్డపై మూడు వన్డేల సిరీస్ ఆడుతోంది. అయితే సిరీస్‌లో భాగంగా ఆదివారం తొలి మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 325 పరుగులు చేసింది. హ్యారీ బ్రూక్ (71), క్రాలే (48), సాల్ట్ (45) రాణించారు. విండీస్ బౌలర్లో షెఫర్డ్, మొటెయ్, ఒషానె థామస్ తలో రెండు వికెట్లు తీశారు.
అనంతరం భారీ ఛేదనకు దిగిన వెస్టిండీస్ 48.5 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కెప్టెన్ హోప్ అజేయ సెంచరీతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. 83 బంతుల్లోనే 109 పరుగులు చేసిన అతనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఇంగ్లాండ్ బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టి తాను కూల్‌గా బ్యాటింగ్ చేసి గెలిపించాడు.
అయితే అవార్డు అందుకున్న అనంతరం హోప్ తన సూపర్ ఇన్నింగ్స్‌కు ధోనీ పరోక్ష కారణమని వివరించాడు. "గతంలో ధోనీతో ఒకసారి మాట్లాడాను. క్రీజులో ఎంతసేపు ఉండాలని భావిస్తావో దానికంటే ఎక్కువసేపు ఉండటానికి ప్రయత్నించమని చెప్పాడు. ఆ సలహాతోనే ఇన్నింగ్స్ ఆఖరి వరకు నిలిచి విజయం సాధించాం" అని ధోనీ గురించి హోప్ మాట్లాడాడు. ఇదే ఉత్సాహంతో రెండో వన్డేలోనూ ఆడి సిరీస్‌ను సాధిస్తామని హోప్ అన్నాడు. మ్యాచ్‌లో కొన్ని క్యాచ్‌లు జారవిడిచామని, ఫీల్డింగ్ లోపాలను సరిదిద్దుకుంటామని చెప్పాడు. తమ జట్టు ఓపెనర్లు అథెంజే (66),బ్రాండన్ కింగ్ (35) గొప్పగా ఆడి శుభారంభాన్ని ఇచ్చారని పేర్కొన్నాడు. విండీస్ ఓపెనర్లు తొలి వికెట్‌కు 104 పరుగులు జోడించారు. ఇంగ్లాండ్-వెస్టిండీస్ రెండో మ్యాచ్ డిసెంబర్ 6న జరగనుంది.

## చెన్నై సూపర్ కింగ్స్‌లోకి రిషభ్ పంత్!

చెన్నై సూపర్ కింగ్స్ భవిష్యత్తు సారథిగా టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్‌ను నియమిస్తారని మాజీ క్రికెటర్ దీప్ దాస్ గుప్తా అన్నాడు. మహేంద్ర సింగ్ ధోనీ వారసుడిగా పంత్‌ను సీఎస్‌కే ఎంపిక చేసుకుంటుందని జోస్యం చెప్పాడు. అయితే ఇది ఇప్పట్లో జరగదని, ఐపీఎల్ 2025 నాటికి జరిగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డాడు.ట్విటర్ వేదికగా ఓ వీడియోను షేర్ చేసిన దీప్ దాస్ గుప్తా.. చెన్నై సూపర్ కింగ్స్ భవిష్యత్తు సారథి ఎవరా? అనే అంశంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'ఐపీఎల్ 2025 నాటికి రిషభ్ పంత్‌ను చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి తీసుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఎందుకంటే ధోనీకి పంత్ చాలా సన్నిహితంగా ఉంటాడు. ధోనీని రిషభ్ పంత్‌ను ఆరాధిస్తాడు. ధోనీ చెప్పిన ఆ ఒక్క మాటతోనే ఇంగ్లాండ్‌పై గెలిచాం – షై హోప్ ధోనీ చెప్పిన ఆ ఒక్క మాటతోనే ఇంగ్లాండ్‌పై గెలిచాం – షై హోప్‌ధోనీకి కూడా పంత్ అంటే ఇష్టమే. వాళ్లిద్దరు గతంలో చాలా కాలం వరకు కలిసి ఆడారు. ఇద్దరూ ఒకే ఆలోచనా విధానం కలిగిన వారు. ఇద్దరూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతారు. గెలవాలన్న ఆలోచన తప్ప ప్రతికూల భావనలు దరిచేరనీయరు.'అని దీప్‌దాస్ గుప్తా కొత్త చర్చకు తెరదీసాడు. కాగా డిసెంబర్ 19న ఐపీఎల్ మినీ వేలానికి ముహూర్తం ఖరారైన విషయం తెలిసిందే.

### భారత్‌ను కూడా బజ్‌బాల్‌తో
# కొట్టేస్తాం: బ్రెండన్ మెక్‌కల్లమ్

వచ్చే ఏడాది భారత్‌తో జరిగే 5 మ్యాచులు టెస్టు సిరీస్‌లోనూ బజ్ బాల్ క్రికెట్ ఆడతామని ఇంగ్లాండ్ టెస్టు జట్టు కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్ వ్యాఖ్యానించా డు. ఓ కార్యక్రమంలో మాట్లాడిన బ్రెండన్ మెక్‌క ల్లమ్.. భారత్‌తో జరిగే టెస్టు సిరీస్‌పై తన మనసులో ని మాటను చెప్పాడు. భారత్ బలమైన జట్టు అంటూ నే.. తమ వ్యూహాలు తమకు ఉన్నాయని చెప్పుకొచ్చాడు.

**భారత్ వర్సెస్ ఇంగ్లాండ్**

వచ్చే ఏడాది జనవరిలో ఇంగ్లాండ్ జట్టు భారత్‌లో పర్యటించనున్న విషయం తెలిసిందే. పర్యటనలో భాగంగా ఐదు టెస్టు మ్యాచుల్లో భారత్‌తో తలపడనుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ (2023-2025 సైకిల్)లో పాయింట్ల పట్టికలో మెరుగైన స్థానంలో ఉండాలని ఇరు జట్లకు ఈ సిరీస్ కీలకమైంది. ఈ నేపథ్యంలో ఇందుకోసం ఇప్పటికే ఆయా జట్లు వ్యూహాలు రచిస్తున్నాయి. ఆటగాళ్ల ఫిట్‌నెస్, ఎంపికపై ఇప్పటి నుంచే దృష్టి సారించాయి.

**ఇంటిలోనే చిన్నారులకు అవసరమైన ఆహారం తయారుచేసుకోవడం ఎలా??**

అయితే గత రెండేళ్లుగా ఇంగ్లాండ్ క్రికెట్ టీమ్..



టెస్టు క్రికెట్‌లో బజ్‌బాల్ క్రికెట్‌తో అదరగొడుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఆ ఇంగ్లాండ్ టెస్టు జట్టు కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన న్యూజిలాండ్ మాజీ ప్లేయర్ బ్రెండన్ మెక్‌కల్లమ్.. ఆటగాళ్ల దృక్పథాన్నే మార్చేశాడు. ఇంగ్లాండ్ టెస్టు క్రికెట్ అనేది బ్రెండన్ మెక్‌కల్లమ్ రాకముందు.. వచ్చాక అనేంతలా మారిపోయింది.

బజ్‌బాల్‌ను ముందుకు తీసుకెళ్లే క్రమంలో కొన్ని మ్యాచుల్లో ఓటమిపాలైనా.. ఇంగ్లాండ్ మాత్రం తన పంథాను మార్చుకోలేదు. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది జరగనున్న టెస్టు సిరీస్‌పై ఇంగ్లాండ్ టెస్టు జట్టు కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్ మాట్లాడాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇన్నోవేషన్ ల్యాబ్ లీడర్స్ మీట్ ఇండియా కార్యక్రమంలో పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశాడు.

**బ్రెండన్ మెక్‌కల్లమ్ మాట్లాడుతూ..**

'భారత్‌తో భారత గడ్డపై 2024 జనవరి నుంచి 5 టెస్టు మ్యాచులు ఆడబోతున్నాం. టీమిండియాతో ఆడనుండటం అనేది మాకు పెద్ద సవాలు. కానీ ఈ సిరీస్ కోసం మేం చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. ఎందుకంటే.. ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టుపై మమ్మల్ని మేము పరిక్షించుకోవడానికి ఇదే సరైన సమయం. సొంత గడ్డపై భారత్ ఎప్పుడూ ప్రమాదకరమే. ఇదివరకే ఎన్నోసార్లు ఇది రుజువైంది. ఏది ఏమైనా మా బజ్ బాల్ స్టైల్‌ను కంటిన్యూ చేస్తాం. ఇంగ్లాండ్ జట్టుపై నాకు నమ్మకం ఉంది' అని బ్రెండన్ మెక్‌కల్లమ్ వ్యాఖ్యానించాడు.జనవరి 25 నుంచి భారత్-ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు మ్యాచులు టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌ను గెలిచిన జట్టు ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ (2023-2025) సైకిల్‌లో పాయింట్ల పట్టికలో టాప్-2లో నిలిచే అవకాశం ఉంది. గత రెండు ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్స్‌లోనూ భారత్ ఫైనల్ చేరింది. రెండు సార్లు తుది పోరులో ఓడి రన్నరప్‌గా నిలిచింది. ఇంగ్లాండ్ మాత్రం ఇప్పటివరకు ఒక్కసారి కూడా ఆ ఫీట్ సాధించలేకపోయింది. ఈ నేపథ్యంలో ఈసారి ఎలాగైన వరల్డ్ టెస్టు ఛాంపియన్ షిప్ తుది పోరుకు అర్హత సాధించాలని చూస్తోంది.

**పర్యటన షెడ్యూల్:**

తొలి టెస్టు: జనవరి 25-29 (హైదరాబాద్)
రెండో టెస్టు: ఫిబ్రవరి 2-6 (విశాఖపట్నం)
మూడో టెస్టు: ఫిబ్రవరి 15-19 (రాజ్‌కోట్)
నాలుగో టెస్టు: ఫిబ్రవరి 23-27 (రాంచీ)
ఐదో టెస్టు: మార్చి 7-11 (ధర్మశాల)

### 2024 నుంచి జోఫ్రా ఆర్చర్ ఔట్..
# ఆసక్తి చూపినా ఎవరు అడ్డుకున్నారు?

డిసెంబర్ 19న జరగనున్న ఐపీఎల్ 2024 వేలానికి ఇంగ్లాండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ దూరమయ్యాడు. వేలంలో తన పేరును రిజిస్టర్ చేసుకోకపోవడమే అందుకు కారణం. అయితే అతడు తన పేరును లిస్టింగ్ చేసుకునేందుకు ఆసక్తి చూపాడని.. కానీ, ఈసీబీ వద్దని ఆదేశించినట్లు సమాచారం. వచ్చే ఏడాది జరగనున్న టీ20 ప్రపంచకప్ మెగా టోర్నీ నాటికి పూర్తి ఫిట్‌నెస్‌తో ఉంచాలనే ఉద్దేశంతో ఈసీబీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

ప్రధానాంశాలు:

**దుబాయ్ వేదికగా ఐపీఎల్ వేలం**

రిజిస్టర్ చేసుకున్న 1166 మంది ఆటగాళ్లు

స్టార్ బౌలర్ జోఫ్రా ఆర్చర్‌ను ఎందుకు అడ్డుకున్నారు?

**జోఫ్రా ఆర్చర్**

ఇంటిలోనే చిన్నారులకు అవసరమైన ఆహారం తయారుచేసుకోవడం ఎలా??

ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలం డిసెంబర్ 19న దుబాయి వేదికగా జరగనుంది. ఇందుకోసం మొత్తంగా 1166 మంది ఆటగాళ్లు తమ పేరును రిజిస్టర్ చేసుకున్నారు. వేలానికి సంబంధించిన ఏర్పాట్లు



సైతం ముమ్మరంగా సాగుతున్నాయి. గత కొన్నేళ్లుగా ఐపీఎల్‌కు దూరంగా ఉన్న ఆసీస్ స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ లాంటి ప్లేయర్లు సైతం వేలంలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. అయితే అనూహ్యంగా ఇంగ్లాండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ మాత్రం వేలంలో పాల్గొనేందుకు తన పేరును ఇవ్వలేదు.

జోఫ్రా ఆర్చర్‌ను 2022 సీజన్‌కు ముందు జరిగిన మెగా వేలంలో ముంబయి ఇండియన్స్ సొంతం చేసుకుంది. 2022 సీజన్‌లో అతడు పాల్గొనే అవకాశం లేదని తెలిసినా.. రూ.8 కోట్లతో అతడిని సొంతం చేసుకుంది. జస్‌ప్రీత్ బుమ్రా, జోఫ్రా ఆర్చర్ పేస్ ద్వయం ముంబయి ఇండియన్స్ విజయంలో కీలక పాత్ర పోషిస్తుందని అంతా భావించారు. కానీ ముంబయి ప్లాన్స్ మొత్తం తలకిందులయ్యాయి. 2023 సీజన్‌కు అందుబాటులో ఉన్నా.. గాయాల కారణంగా చాలా మ్యాచులకు దూరమయ్యాడు.
2023 సీజన్‌లో ఐదు మ్యాచులు ఆడిన ఆర్చర్ కేవలం 2 వికెట్లు మాత్రమే తీశాడు. పరుగులు కూడా ధారాళంగా సమర్పించుకున్నాడు. ఈ నేపథ్యంలో ఐపీఎల్-2024 మినీ వేలానికి ముందు ముంబయి అతడిని విడుదల చేసింది. అయితే.. 28 ఏళ్ల జోఫ్రా ఆర్చర్ వేలంలో పాల్గొనాలని భావించాడు. కానీ అందుకు ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు అడ్డు చెప్పినట్లు తెలుస్తోంది.
ఐపీఎల్-2023 నుంచి గాయంతో ఇబ్బంది పడ్డ ఆర్చర్.. వన్డే ప్రపంచకప్ 2023 సైతం ఆడలేకపోయాడు. ఇంగ్లాండ్ జట్టుతోనే కొనసాగిని ఫిట్‌నెస్ నిరూపించుకోలేక టోర్నీ మొత్తం డగౌట్‌కే పరిమితమయ్యాడు. ఈ టోర్నీలో ఇంగ్లాండ్ పేలవ ప్రదర్శనతో లీగ్ స్టేజ్ నుంచే ఇంటి బాట పట్టింది. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది జరగనున్న టీ20 ప్రపంచ కప్ 2024 నాటికైనా ఆర్చర్‌ను పూర్తి ఫిట్‌నెస్‌తో ఉంచుకోవాలని ఈసీబీ భావిస్తోంది.
ఐపీఎల్ 2024 లో అతడు పాల్గనకుంటే.. తమ పర్యవేక్షణలో ఉంచుకునే అవకాశం ఉందని భావిస్తోందని సమాచారం. అతడు వేలంలోకి వెళ్తే.. ఏదో ఒక జట్టు కొనుగోలు చేస్తుందని.. దీంతో అతడు ఆడినా ఆడకపోయినా.. ఫిట్‌నెస్ మాత్రం దెబ్బతినే అవకాశం ఉందని ఈసీబీ ఆలోచిస్తోంది. దీంతో అతడిని ఐపీఎల్ వేలంలో పాల్గొనకుండా ఉండాలని ఈసీబీ ఆదేశించినట్లు తెలుస్తోంది. ఆర్చర్ అందుకే వేలానికి తన పేరును రిజిస్టర్ చేసుకోలేదని సమాచారం.
ఇక జోఫ్రా ఆర్చర్ టీ20 వరల్డ్‌కప్-2024కు ముందు ఈసీబీతో రెండేళ్లకు గానూ కొత్త ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. దీంతో తమ రూల్స్ ప్రకారం నడుకుకోవాల్సిందే అనే ఈసీబీ ఆర్చర్‌ను ఆదేశించినట్లు సమాచారం.

### ఐదో టీ20లో ఆస్ట్రేలియా ఓటమి..
# అంపైర్లపై హెడెన్ సంచలన వ్యాఖ్యలు..

బెంగళూరు వేదికగా ఇండియాతో జరిగిన ఐదో టీ20 మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఓటమిపై మ్యాథ్యూ హెడెన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఆసీస్ ఓటమికి అంపైర్లు కూడా కారణమనే రీతిలో వ్యాఖ్యానించాడు. ఆఖరి ఓవర్‌లో అంపైరింగ్‌ను తప్పుబట్టిన హెడెన్.. అంపైర్ తీరుతో ఆసీస్ కెప్టెన్ సైతం అసంతృప్తికి గురయ్యాడని చెప్పుకొచ్చాడు. కామెంటరీ బాక్స్ నుంచే మ్యాథ్యూ హెడెన్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు వివాదాస్పదమవుతున్నాయి.

**ప్రధానాంశాలు:**

ఐదో టీ20 మ్యాచ్‌పై మ్యాథ్యూ హెడెన్ సంచలన వ్యాఖ్యలు

ఆసీస్ ఓటమికి అంపైర్లను నిందించిన మ్యాథ్యూ హెడెన్

కామెంటరీ బాక్సు నుంచే వివాదాస్పద వ్యాఖ్యలు

**ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా**

ఇంటిలోనే చిన్నారులకు అవసరమైన ఆహారం తయారుచేసుకోవడం ఎలా??

బెంగళూరు వేదికగా ఇండియా, ఆస్ట్రేలియా మధ్య జరిగిన ఐదో టీ20 ఉత్కంఠభరితంగా సాగింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 160 పరుగులు చేసింది. అనంతరం 161 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా.. 154 పరుగులకే పరిమితమైంది. భారత బౌలర్ల అద్భుత ప్రదర్శనతో ఆస్ట్రేలియా విజయానికి ఆరు పరుగుల దూరంలో నిలిచిపోయింది. దీంతో సిరీస్‌ను విజయంతో ముగించిన భారత జట్టు.. ట్రోఫీని 4-1 తేడాతో కైవసం చేసుకుంది.మరోవైపు ఈ మ్యాచ్‌లో ఆఖరి ఓవర్ తీవ్ర ఉత్కంఠకు దారితీసింది. ఆఖరి ఓవర్‌లో విజయానికి పది పరుగులు అవసరం కాగా.. ఆస్ట్రేలియా కేవలం మూడు పరుగులు మాత్రమే చేయగలిగింది. కెప్టెన్ మ్యాథ్యూవేడ్ ఔట్ కావటం ఆ జట్టు విజయావకాశాలను దారుణంగా దెబ్బతీసింది. దీంతో ఆరు పరుగుల తేడాతో ఆసీస్ చిత్తైంది. ఆఖరి ఓవర్ బౌలింగ్ చేసిన అర్షదీప్ సింగ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అయితే అర్ష్ దీప్ సింగ్ వేసిన ఓవర్ మొదటి బంతి మాత్రం వివాదాస్పదమైంది. దీనిపై ఆసీస్ మాజీ ఓపెనర్, కామెంటేటర్ మ్యాథ్యూ హెడెన్ సైతం ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆస్ట్రేలియా ఓడిపోవడానికి అంపైర్లు కూడా కారణమనే రీతిలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు.
ఆఖరి ఓవర్‌లో మొదటి బంతిని అర్షదీప్ సింగ్ బౌన్సర్ వేశాడు. ఈ బాల్‌ను పుల్ చేసేందుకు యత్నించిన వేడ్ విఫలమయ్యాడు. అయితే బాల్.. బ్యాటర్ కంటే కాస్త ఎత్తులో వెల్లడంతో వైడ్‌గా ప్రకటిస్తారని వేడ్ భావించాడు. కానీ అంపైర్ వైడ్ ఇవ్వకపోవటంతో అసంతృప్తి వ్యక్తం చేశాడు. కామెంటరీ బాక్సులో ఉన్న మ్యాథ్యూ హెడెన్‌ను సైతం ఇదే అంశంపై ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. మ్యాచ్ అనంతరం దీనిపై మాట్లాడిన హెడెన్ అంపైర్ నిర్ణయం తనను షాక్‌కు గురిచేసిందని అన్నాడు. కచ్చితంగా ఆ బాల్ వైడేనన్న హెడెన్.. అంపైర్ నిర్ణయంతో మ్యాథ్యూ వేడ్ సైతం అసంతృప్తికి లోనయ్యాడని చెప్పుకొచ్చాడు.ఇక ఐదో బంతి సమయంలోనూ హెడెన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. అర్ష్ దీప్ సింగ్ వేసిన ఐదో బంతిని నాథన్ ఇల్లిస్ స్ట్రైట్‌గా ఆడాడు. అయితే బాల్‌ను క్యాచ్ పట్టడంలో అర్ష్ దీప్ విఫలం కావటంతో.. బంతి అతని చేతిని తాకుతూ వెళ్లిపోయింది. అలా వెళ్లిన బంతి అంపైర్ కాలికి తగిలి ఆగిపోయింది. బాల్ నుంచి తప్పించుకునేందుకు అంపైర్ ప్రయత్నించినా ఉపయోగం లేకపోయింది. అప్పటికి ఆస్ట్రేలియా విజయానికి రెండు బంతుల్లో 9 పరుగులు కావాల్సి ఉంది. బంతి అంపైర్‌ను తగలకపోయి ఉంటే.. బౌండరీకి వెళ్లేది. దీంతో ఆస్ట్రేలియా కెప్టెన్ మ్యాథ్యూ వేడ్ సైతం షాక్ తిన్నాడు. ఈ నేపథ్యంలో ఈ బాల్‌పైనా మ్యాథ్యూ హెడెన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. అంపైర్ తనపాత్రను ఈ ఓవర్‌లో రెండో సారి విజయవంతంగా పోషించాడంటూ వ్యాఖ్యానించాడు.

# కోహ్లీని ఈ లీగ్ ఆడిస్తా..
# మళ్లీ ఆర్సీబీలోకి రావాలని ఉంది: డివిలియర్స్

ప్రస్తుతం క్రికెట్‌లో బెస్ట్ బ్యాటర్ ఎవరంటే చాలామంది చెప్పే పేరు విరాట్ కోహ్లీ. పొట్టి ఫార్మాట్లో కూడా కోహ్లీ రికార్డులు ఎవరూ బద్దలు కొట్టలేని స్థాయిలోనే ఉన్నాయి. ముఖ్యంగా ఐపీఎల్‌లో కోహ్లీ ఎన్నో రికార్డులు సృష్టించాడు. ఈ లీగులో 237 మ్యాచుల్లో 37.24 సగటుతో ఏకంగా 7263 పరుగులు చేశాడీ స్టార్ బ్యాటర్. వీటిలో ఏడు సెంచరీలు కూడా ఉండటం గమనార్హం.
ఇలాంటి కోహ్లీ తమ లీగుల్లో కూడా ఆడాలని పలు దేశాలు కోరుకోవడంలో తప్పేం లేదు. ఇదే విషయంపై కోహ్లీ బెస్ట్ ఫ్రెండ్, సౌతాఫ్రికా లెజెండ్ ఏబీ డివిలియర్స్ కూడా స్పందించాడు. తాజాగా అతన్ని సౌతాఫ్రికా టీ20 లీగ్ అంబాసిడర్‌గా నియమించారు. ఈ నేపథ్యంలో మాట్లాడిన డివిలియర్స్.. ఈ లీగ్‌లో కోహ్లీని ఆడించడం కోసం కచ్చితంగా ప్రయత్నిస్తానని చెప్పాడు.'డెఫినెట్‌గా కోహ్లీ. అతన్ని ఇక్కడ కచ్చితంగా ఆడించాలి. తన అంతర్జాతీయ కెరీర్ అయిపోగానే ఇక్కడకు ఎలాగైనా తీసుకురావడానికి ప్రయత్నిస్తా. సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో ఒక్క సీజన్ ఆడినా చాలు. ఆ ఫీలింగ్ చాలా అద్భుతంగా ఉంటుంది' అని డివిలియర్స్ చెప్పుకొచ్చాడు. వీళ్లిద్దరూ కూడా ఐపీఎల్‌లో చాలాకాలం కలిసి ఆర్సీబీ తరఫున ఆడారు.
ఐపీఎల్‌లో అత్యధిక భాగస్వామ్యం నెలకొల్పిన జోడీగా కూడా కోహ్లీ, డివిలియర్స్ నిలిచారు. వీళ్లిద్దరూ 2016లో గుజరాత్ లయన్స్‌పై ఏకంగా 229 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అలాగే తన మనసు ఆర్సీబీతోనే ఉందని చెప్పిన అతను.. ఆ ఫ్రాంచైజీలో కోచింగ్ సిబ్బందిలో తను ఉంటానని కచ్చితంగా చెప్పలేకపోయాడు.



### సఫారీ గడ్డపై టెస్ట్ సిరీస్ నెగ్గని టీమిండియా..
## ఈసారి ఖాయం అనుకుంటే
# ఇంతలోనే ఇలా!

ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌ను 4-1 తేడాతో కైవసం చేసుకున్న టీమిండియా.. మరో సిరీస్ కోసం సన్నద్ధమైంది. వారం రోజులు కూడా పూర్తికాకముందే సఫారీలతో టీ20 సిరీస్ ఆడనుంది. సౌతాఫ్రికా పర్యటనకు వెళ్లనున్న టీమిండియా.. ఈ పర్యటనలో మూడు టీ20లు, మూడు వన్డేలు, రెండు టెస్టులు ఆడనుంది. ఈ టెస్ట్ సిరీస్ కోసం ఐసీసీ అంపైర్ల జాబితాను ప్రకటించగా.. ఫ్యాన్స్ కంగారుపడిపోతున్నారు. ఇప్పటి వరకూ టీమిండియా సఫారీ గడ్డ మీద టెస్టు సిరీస్ గెలుచుకోలేదు. ఇలాంటి పరిస్థితుల్లో మళ్లీ ఇదేంట్రా బాబూ అంటూ మదనపడిపోతున్నారు.

**ప్రధానాంశాలు:**

సౌతాఫ్రికా పర్యటనకు వెళ్లనున్న టీమిండియా

రెండు టెస్టులు ఆడనున్న భారతజట్టు

టెస్ట్ సిరీస్ కోసం అంపైర్లను ప్రకటించిన ఐసీసీ

ఇండియా టెస్ట్ జట్టు

ఇంటిలోనే చిన్నారులకు అవసరమైన ఆహారం తయారుచేసుకోవడం ఎలా??

ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్ ముగియటంతో టీమిండియా సౌతాఫ్రికా పర్యటనకు వెళ్లనుంది. పర్యటనలో భాగంగా మూడు టీ20లు, మూడు వన్డేలు , రెండు టెస్టులు ఆడనుంది. ఈ పర్యటన కోసం.. బీసీసీఐ ఇప్పటికే జట్లను సైతం ప్రకటించింది. మూడు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లను నియమించింది. అయితే తాజాగా ఇండియా, సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్ కోసం ఐసీసీ అంపైర్ల జాబితాను ప్రకటించింది. సౌతాఫ్రికా పర్యటనలో టీమిండియా రెండు టెస్టులు ఆడనుంది. ఈ రెండు టెస్టుల కోసం ఐసీసీ ముగ్గురు అంపైర్లను ఎంపిక చేసింది.తొలి టెస్టులో రిచర్డ్ కెటిల్ బరో, పాల్ రీఫెల్ ఆన్ ఫీల్డ్ అంపైర్లుగా వ్యవహరించనున్నారు. ఇక రెండో టెస్టులో పాల్ రీఫెల్ స్థానంలో అహసన్ రజా ఫీల్డ్ అంపైర్‌గా వ్యవహరిస్తాడు. ఈ విషయాన్ని ఐసీసీ వెల్లడించింది. అయితే ఈ అంపైర్ల జాబితా చూసిన క్రికెట్ ఫ్యాన్స్ అమ్మబాబోయ్ అంటున్నారు. ఐరెన్ లెగ్ మళ్లీ వచ్చేశాడని బాధపడుతున్నారు. రిచర్డ్ కెటిల్ బరోను మళ్లీ ఎందుకు తీసుకొచ్చారంటూ మదనపడుతున్నారు. దీనికి కూడా ఓ కారణం ఉందండోయ్..
టీమిండియా ఆడిన ఐసీసీ నాకౌట్ మ్యాచ్‌లలో ఎక్కువ వాటికి రిచర్డ్ కెటిల్ బరో అంపైర్‌గా వ్యవహరించాడు. ఇటీవల ముగిసిన వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు సైతం కెటిల్‌బరోనే అంపైర్‌గా ఉన్నాడు. అయితే మనోడు అంపైరింగ్ చేసిన నాకౌట్ మ్యాచ్‌లలో టీమిండియా విజయం సాధించలేదు. సెమీస్, ఫైనల్ మ్యాచ్‌లలో ఓటమి పాలైంది. ఈ నేపథ్యంలోనే రిచర్డ్ కెటిల్ బరో ఐరెన్ లెగ్ అంటూ క్రికెట్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. సఫారీలతో టెస్టు సిరీస్‌కు సైతం రిచర్డ్ కెటిల్‌బరోను అంపైర్‌గా ప్రకటించడంతో సోషల్ మీడియాలో మీమ్స్, పోస్టులు వదులుతున్నారు.2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌తో పాటుగా, 2014 టీ20 ప్రపంచ కప్ ఫైనల్, 2015 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్, 2016 టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్, 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్, 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్ మ్యాచ్‌లలో కెటిల్‌బరో అంపైర్‌గా విధులు నిర్వహించగా.. ఆ మ్యాచ్‌లు అన్నింటిలో టీమిండియా ఓడిపోయింది. ఇప్పుడు మరోసారి సఫారీలతో టెస్టు సిరీస్ కోసం కూడా అంపైర్‌గా రిచర్డ్ కెటిల్‌బరోనే ఎంపిక చేయటంతో ఫ్యాన్స్ కంగారుపడుతున్నారు. సౌతాఫ్రికా గడ్డ మీద టీమిండియా ఇప్పటి వరకూ టెస్టు సిరీస్ నెగ్గలేదు. ఈసారైనా సిరీస్ గెలుస్తారని అనుకుంటే.. ఇంతలో ఈ ఐరెన్ లెగ్ ఎంట్రీ ఏంటిరా బాబూ అంటూ కామెంట్స్ పెడుతున్నారు.ఇండియా, సౌతాఫ్రికా మధ్య టెస్టు సిరీస్ డిసెంబర్ 26 నుంచి జనవరి ఏడువరకూ జరుగుతుంది.మొదటి టెస్టు డిసెంబర్ 26న సెంచూరియన్‌లోని సూపర్‌స్పోర్ట్ పార్క్‌లో ప్రారంభమవుతుంది. రెండో టెస్టు జనవరి 3న కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతుంది.



# కౌశిక్ రెడ్డిపై కేసు



తెలంగాణ వీణ, కరీంనగర్ : అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించానని సంతోషించేలోపే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పోలీసులు షాకిచ్చారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై కేసు నమోదైంది. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరుగుతుండగా పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని ఓ హెడ్ కానిస్టేబుల్ ఫిర్యాదు చేశాడు. ఆయన ఫిర్యాదుతో కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించినందుకు ఐపీసీ సెక్షన్ 506, 290, 353 ల కింద బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆదివారం ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా కౌశిక్ రెడ్డి పోలీసులతో వాగ్వాదానికి దిగి ఎన్నికల విధులకు ఆటంకం కలిగించారని సమాచారం.

# మూకమ్మడిగా నామినేటెడ్ నేతల రాజీనామాలు

తెలంగాణ వీణ, హైదరాబాద్ : మరికొన్ని గంటల్లో తెలంగాణలో కొత్త ప్రభుత్వం కొలువు తీరనుండగా రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు ముకుమ్మడిగా రాజీనామా చేశారు. ఈ మేరకు కార్పొరేషన్ చైర్మన్లు తమ రాజీనామా లేఖలను తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి పంపించినట్లు సమాచారం. పలు కార్పొరేషన్లకు చైర్మన్లుగా ఉన్న డా .దూది మెట్ల బాలరాజ్ యాదవ్ రవీందర్ సింగ్, డా. వాసుదేవ రెడ్డి, మన్నే క్రిశాంక్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, పల్లె రవికుమార్ గౌడ్, పాటి మీద జగన్ మోహన్ రావు, అనిల్ కూర్మాచలం, గజ్జెల నగేష్, మేడె రాజీవ్ సాగర్, డా .ఆంజనేయులు గౌడ్, సతీష్ రెడ్డి, రామచంద్ర నాయక్, గూడూరి ప్రవీణ్, వాల్యా నాయక్ తమ చైర్మన్ పదవు లకు రాజీనామా చేశారు. తెలంగాణ పునర్నిర్మాణంలో తమకు అవకాశం కల్పించిన కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల కనుగుణంగా పనిచేస్తాం అన్నారు.

**రాజీనామా చేసిన కార్పొరేషన్ల చైర్మన్లు వీరే..**

1. సోమ భరత్ కుమార్ ` చైర్మన్, రాష్ట్ర డెయిరీ డేవలప్మెంట్ కార్పొరేషన్
2. జూలూరి గౌరీ శంకర్ ` చైర్మన్, తెలంగాణ సాహిత్య అకాడమీ
3. పల్లె రవి కుమార్ గౌడ్ ` చైర్మన్, రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్
4. డాక్టర్ ఆంజనేయ గౌడ్ ` చైర్మన్, స్పోర్ట్స్ అథారిటీ
5. మేడె రాజీవ్ సాగర్ ` చైర్మన్, ూ ఈనీనీటబ అనీతీజూనీతీజీబితినీని
6. డా. దూదిమెట్ల బాలరాజు యాదవ్ ` చైర్మన్, గొర్రెలు, మేకల అభివృద్ధి సంస్థ
7. గూడూరు ప్రవీణ్ ` చైర్మన్, టెక్స్టైల్స్ కార్పొరేషన్
8. గజ్జెల నగేష్ ` చైర్మన్, బేవరేజెస్ కార్పొరేషన్
9. అనిల్ కూర్మాచలం ` చైర్మన్, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్
10. రామచంద్ర నాయక్ ` చైర్మన్, ట్రైకార్
11. వలియా నాయక్ ` చైర్మన్, గిరిజన ఆర్థిక సహకార సంస్థ
12. వై సతీష్ రెడ్డి ` చైర్మన్,
13. డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ` చైర్మన్, రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల కల్పన సంస్థ
14. రవీందర్ సింగ్ ` చైర్మన్, పౌర సరఫరాల సంస్థ
15. జగన్మోహన్ రావు ` చైర్మన్, రాష్ట్ర టెక్నాలజికల్ సర్వీసెస్

**ట్రాన్స్ కో, జెన్ కో సీఎండీ ప్రభాకర్ రావు రాజీనామా**

తెలంగాణ ట్రాన్స్ కో, జెన్ కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) డి. ప్రభాకర్ రావు తన పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాల వల్ల తాను రాజీనామా చేస్తున్నట్లుగా ప్రభాకర్ రావు వెల్లడిరచారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి 25 అక్టోబర్ 2014 నుంచి టీఎస్ ట్రాన్‌కో, జెన్ కోకు సీఎండీ హోదాలో కొనసాగుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతున్న సమయంలో తన పదవికి ఆయన రాజీనామా చేశారు.

**టాస్క్ ఫోర్స్ ఎస్టీ రాధాకిషన్ రావు రాజీనామా...**

తన ఉద్యోగానికి టాస్క్ ఫోర్స్ ఎస్టీ రాధాకిషన్ రావు రాజీనామా చేశారు. అయితే మూడేళ్ల కిందటే ఆయన పదవీకాలం ముగిసినా, ఇంకా టాస్క్ ఫోర్స్ లోనే కొనసాగుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న తరుణంలో తన రాజీనామాను ప్రభుత్వానికి పంపించారు రాదా కిషన్ రావు.

# ఓటమిపై సమీక్షిస్తున్నాం

**కిషన్ రెడ్డి**




తెలంగాణ వీణ, హైదరాబాద్ : గత ఎన్నికల తో పోలిస్తే కాంగ్రెస్ కు పెరిగిన ఓట్ల కన్నా ఎక్కువ శాతం ఓట్లు బీజేపీ పొందిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఫలితాలను సమీక్షించుకుని మంచి పలితాలు సాధించేందుకు కృషి చేయబోతున్నాం. కార్యకర్తలు నిరాశ నిస్పృహలు లోనూ కాకుండా ముందుకు వెళ్ళాలని కోరుతుకుంటున్ననని అన్నారు. బీఆర్ఎస్, , కాంగ్రెస్ ల డబ్బు మద్యాని ఎదుర్కొని కార్యకర్త లు పార్టీ కోసం పని చేశారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్ లో బీజేపీ భారీ మెజారిటీతో విజయం సాధించింది, కాంగ్రెస్ కి తెలంగాణ లో అలాంటి పలితాలు రాలేదు. అయినా,ఒక సిట్టింగ్ సీఎం ను, కాబోయే సీఎం అంటున్న ఇద్దరి నీ ఓడిరచిన ఘనత బీజేపీ దే. కెసిఆర్, రేవంత్ రెడ్డి నీ ఓడిరచిన వెంకట రమణ రెడ్డి విజయం పై బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా అభినందనలు తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ గెలువబోతున్నారు... కేంద్రం లో హ్యాట్రిక్ పీఎం కాబోతున్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మీకే వేస్తామని ప్రజలు మాకు చెప్పారు. మోడీ కే మా ఓటు అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ , కాంగ్రెస్ ఓటర్ లు సైతం లోక్ సభ కు మాకు వేస్తామని అన్నారని అయన అన్నారు.

# ఏబీవీపీ టూ కాంగ్రెస్... వయా టీడీపీరేవంత్ పయనం



తెలంగాణ వీణ, హైదరాబాద్, : టీపీసీసీ చీఫ్ గా అనుముల రేవంత్ రెడ్డి ఆ పార్టీని రాష్ట్రంలో తొలిసారి గెలిపించిన నేతగా సంచలనం సృష్టించారు.తెలుగు రాజకీయాలలో రేవంత్ రెడ్డి ఆది నుంచి సంచలనాలకు, వివాదాలకు కేంద్రంగా నిలుస్తూ వచ్చారు.ఆర్ఎస్ఎస్, తెలుగుదేశం పార్టీ మూలాలున్న ఆయన కాంగ్రెస్ పార్టీలోకి రావడమే ఒక విశేషమైతే, అధిష్టానం ఆశీస్సులతో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు స్వీకరించడం, పార్టీని అధిక స్థానాలలో గెలిపించడం అంతకన్నా విశేషం.తెలుగుదేశం పార్టీ తెలంగాణ ఎల్పీ లీడర్ పదవిలో ఉన్న ఆయన, హఠాత్తుగా కాంగ్రెస్‌లో చేరడం, ఆ తర్వాత క్రమంగా ఎదుగుతూ పార్టీ అధ్యక్షుడి వరకు ఎదగడానికి నేపథ్యం కూడా ఉంది.2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఈ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ క్రమంగా బలహీన పడిరది. ఎమ్మెల్సీల అభ్యర్థుల ఓట్ల కోసం డబ్బును ఎరవేశారన్న ఆరోపణలతో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఇక్కడి రాజకీయాలకు దూరంగా ఉంటూ ఆంధ్రప్రదేశ్‌కే పరిమితమయ్యారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీని అసెంబ్లీలో నడిపించే అవకాశం రేవంత్ రెడ్డికి దక్కింది.కానీ, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అంతకంతకూ బలహీనపడటం, కీలక నేత లంతా అధికార పార్టీలో చేరడమో, లేదంటే పార్టీ బాధ్యతలకు దూరంగా ఉండటమో చేయడంతో అధికార పార్టీని ఎదుర్కొంటూ తెలుగుదేశం పార్టీని నడిపించడం కష్టతరంగా మారింది.అప్పటికే ఎమ్మెల్సీ ఓట్ల కోసం డబ్బులు లంచంగా ఇవ్వజూపారన్న కేసులో కొన్నాళ్లు జైల్లో కూడా గడిపిన రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీవైపు మళ్లారు.కాంగ్రెస్ పార్టీతో సంప్రదింపులు జరుపుతున్నారన్న ఆరోపణలతో తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది. దీంతో రేవంత్ రెడ్డి 2017 లో కాంగ్రెస్‌లో చేరారు.2017 అక్టోబర్ 17న ఆయన తెలుగుదేశం సభ్యత్వానికి, శాసన సభ్యత్వానికి రాజీనామా చేశారు. అక్టోబర్ 30న దిల్లీలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కానీ, వర్గ రాజకీయాలకు పెట్టింది పేరులాంటి కాంగ్రెస్ పార్టీలో ఆయన ప్రస్థానం అంత సులభంగా సాగలేదు. తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన ఆయన పట్ల కాంగ్రెస్ నాయకులు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేసిన సందర్భాలున్నాయి.అయితే 2018లో కాంగ్రెస్ పార్టీ ఆయన్ను ముగ్గురు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్స్‌లో ఒకరిగా ఎంపిక చేసింది. ముగ్గురు వర్కింగ్ ప్రెసిడెంట్స్‌లో ఒకరైన రేవంత్, 2021లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. 2023 ఎన్నికల్లో పార్టీని నడిపించారు.రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షుడు కేసీయార్‌కు సరితూగే ప్రత్యర్థిని తానేనని నిరూపించుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నించారని, అందులో విజయం సాధించారని రాజకీయ విశ్లేషకులు చెబుతుం టారు. అసమ్మతులకు, వర్గాలకు నిలయమైన కాంగ్రెస్ పార్టీకి అధ్యక్ష బాధ్యతలు వహిస్తూ, అందరినీ కలుపుకు పోయే ప్రయత్నాలు చేసిన రేవంత్, అటు అధిష్టానానికి కూడా చేరువయ్యారు. కర్ణాటక తర్వాత కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ ఎన్నికలపై ఎక్కువగా దృష్టి సారించడంతో రాహుల్‌గాంధీ, ప్రియాంక వాద్రాలు విస్తృతంగా రాష్ట్రంలో పర్యటించారు. ఈ సమయంలో రేవంత్ వారి వెంట ఉండి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు.రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రలో కూడా పాల్గొన్న రేవంత్ రెడ్డి ఆయనకు సన్నిహితంగా ఉండేందుకు ప్రయత్నించారు.పార్టీలో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారంటూ సీనియర్ నేతల నుంచి విమర్శలు వస్తున్నా తనదైన శైలిలో పని చేసుకుపోతున్నారన్న పేరు తెచ్చుకున్నారు రేవంత్ రెడ్డి.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి కాగల వ్యక్తి అన్న స్థాయికి పార్టీలో రేవంత్ ప్రాబల్యం పెరిగింది. పార్టీలోకి వచ్చిన కొత్తలోనే తాను కూడా ముఖ్యమంత్రి అభ్యర్థినేనంటూ వ్యాఖ్యలు చేసి సంచలనం సృష్టించిన రేవంత్, ఎన్నికల ప్రచారం సమయంలో కూడా తన మనోభావాన్ని ప్రజల ముందుంచారు. రాష్ట్రానికి నాయకత్వం వహించేందుకు సహకరించాలి' అంటూ కొడంగల్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో రేవంత్ రెడ్డి ప్రజలను కోరారుఈ వ్యాఖ్య ద్వారా, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తానే సీఎం అవుతానని ఆయన పరోక్షంగా చెప్పారు. 119 నియోజకవర్గాలకు బాధ్యత వహించాల్సిందిగా నన్ను అధిష్టానం కోరింది. పీసీసీ అధ్యక్షుడు రాష్ట్రానికే నాయకుడు కదా. 119మంది బీఫామ్ మీద నేనే సంతకం చేశాను కదా. అంటే రాష్ట్రానికి నాయకత్వ బాధ్యత వహిస్తున్నట్లేగా?'' 2015లో తెలంగాణ శాసన మండలి ఎన్నికల సంద ర్భంగా టీడీపీ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేయా లంటూ.. నామినేటెడ్ ఎంఎల్ఏ ఎల్విస్ స్టీఫెన్సన్ కు రేవంత్‌రెడ్డి లంచం ఇవ్వజూపారంటూ ఒక స్టిం గ్`ఆపరేషన్ వీడియో సహా ఆరోపణలు రావటంతో ఏసీబీ ఆ సంవత్సరం మే నెలాఖరులో రేవంత్‌రెడ్డిని అ రెస్ట్ చేసింది.ఆయనతో పాటు బిషప్ సెబాస్టియర్ హ్యా రీ, ఉదయ్ సింహా అనే మరో ఇద్దరి మీద అవినీతి నిరోధక చట్టం కింద కేసులు నమోదయ్యాయి. తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయటంతో రేవంత్‌రెడ్డి 2015 జూలై ఒకటో తేదీన విడుదలయ్యారు.దాదాపు దశాబ్దన్నర కాలంగా రేవంత్ రెడ్డి తెలుగు రాజకీయాల్లో ఉన్నారు. అంతకు ముందు ఆయన విద్యార్థి సంఘాల్లో క్రియాశీలకంగా ఉండేవారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఏవీ కాలేజీలో డిగ్రీ చదివిన రేవంత్ రెడ్డి, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఫ్ ు అనుబంధ విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లో కార్యకర్తగా పని చేశారు.2009, 2014 ఎన్నికల్లో కొడంగల్ నుంచి ఎన్నికైన రేవంత్ రెడ్డి, 2018లో మాత్రం ఆ స్థానం నుంచి టీఆర్ఎస్ అభ్యర్థి చేతిలో పరాజయం పాల య్యారు. అయితే, 2019లో జరిగిన జనరల్ ఎలక్షన్స్ లో దేశంలోనే అతిపెద్ద నియోజక వర్గమైన మల్కా జ్‌గిరి పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 2006లో స్థానిక ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా రేవంత్ రాజకీయాల్లో ప్రవేశించా రు. అంతకు ముందే ఆయన తెలుగుదేశం పార్టీలో సభ్యుడిగా చేరారు. అయితే, పార్టీ నిర్ణయాన్ని ధిక్కరి స్తూ ఆ యేడాది స్వతంత్ర అభ్యర్థిగా మహబూబ్ నగర్ జిల్లా మిడ్జెల్ మండలం నుంచి జడ్పీటీసీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2007లో స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు.తెలంగాణ రాష్ట్ర ఉద్య మం నాటి నుంచే కేసీఆర్ పైనా ఆయన కుటుంబం పైనా తీవ్రపదజాలంతో విరుచుకుపడే నేతగా రేవంత్ రెడ్డికి పేరుంది. అసెంబ్లీలో గవర్నర్‌పై కాగితాలు విసిరేయడం లాంటి పనులు చేసినా అప్పట్లో ఆయనకు సమైక్యవాదుల్లో గ్లామర్ సంపాదించి పెట్టింది కేసీఆ ర్‌పై వ్యతిరేకతే.తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా తెలంగాణలో కేసీఆర్ వ్యతిరేకుల కూడలిగా చెప్పుకోదగిన వారిలో ఆయన ఒకరుకేసీఆర్‌పైనా, ఆయన కు టుంబం సభ్యులపై ఆయన పరిధులు దాటి తీవ్ర విమ ర్శలు చేసిన సందర్భాలు కూడా అనేకం ఉన్నాయి. తాజా ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ అధిపతికి తానే సరిజోడు అనిపించుకునేందుకు ప్రతీకాత్మకంగా ఆయ న మీద రేవంత్ స్వయంగా పోటీ చేశారని చెబుతా రు.కేసీఆర్ సొంత నియోజక వర్గం గజ్వేల్‌తోపాటు, కామారెడ్డి నుంచి అసెంబ్లీకి పోటీ చేయగా, రేవంత్ రెడ్డి కూడా తన నియోజకవర్గం కొడంగల్‌తోపాటు కామారెడ్డి నుంచి పోటీకి దిగారు.1969 నవంబర్ 8వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లాలోని కొండారెడ్డిపల్లి జన్మించా రు రేవంత్ రెడ్డి. తండ్రి అనుముల నర్సింహా రెడ్డి, తల్లి రామచంద్రమ్మ. హైదరాబాద్‌లోని ఎ.వి. కాలేజ్ నుంచి బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రేవంత్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి దివంగత ఎస్.జైపాల్ రెడ్డి దగ్గరి బంధువైన గీతతో 1992లో ఆయన వివాహం జరిగింది. వీరికి ఒక కుమార్తె ఉన్నారు.

# బీజేపీకి మోదం... ఖేదం



కానీ ఈసారి అసెంబ్లీ ఎ న్నిక ల్లో రఘునందన్‌రావు ఓడిపోయారు. ఇది బీజేపీకి పెద్ద దెబ్బగానే భావించవచ్చు. నిజామాబాద్ ఎంపీగా ఉన్న ధర్మపురి అరవింద్ ఈసారి ఎమ్మెల్యేగా తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. కోరుట్ల నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. బీజేపీ తెలంగాణ లీడర్లలో ఈయన పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. తరచూ కవితపై విమర్శలు చేస్తూ వార్తల్లో నిలుస్తుంటారు. ప్రచార సమయంలో కూడా కేసీఆర్ ఫ్యామిలీపై తీవ్ర విమర్శలు చేశారు. అలాంటి వ్యక్తి ఓటమి కూడా పార్టీకి ఎదురు దెబ్బగానే విశ్లేషకులు భావిస్తున్నారు. హుజూరాబాద్‌లో ఈటల రాజేందర్ ఓటమి బీజేపీకి అతి పెద్ద దెబ్బగా చెప్పాల్సి ఉంటుంది. ఉద్యమనేతగా ఉంటూ బీఆర్ఎస్‌లో టాప్ లీడర్‌గా ఉన్న ఆయన ఒక్కసారిగా పార్టీ మారడం సంచలనంగా మారింది. కేసీఆర్ ఆయన్ని మంత్రివర్గం నుంచి సస్పెండ్ చేయడంతో పార్టీ మారారు. బీజేపీలో చేరిన తర్వాత తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. అక్కడ 2021లో ఉపఎన్నికలు వచ్చాయి. బీజేపీ అభ్యర్థిగా ఈటల పోటీ చేశారు. ప్రతిష్టాత్మకంగా ఈ ఉపఎన్నికను తీసుకున్న బీఆర్ఎస్ ఈటలకు ప్రత్యర్థిగా గెల్లుశ్రీనివాస్‌ను పెట్టింది. దళిత బంధులాంటి పథకాన్ని ప్రవేశ పెట్టి మంత్రులు, బీఆర్ఎస్ లీడర్లంతా ఇక్కడ ప్రచారం చేశారు. అష్టదిగ్బంధం చేసినా ఈటల భారీ విజయాన్ని నమోదు చేసి అధికార పార్టీకి షాక్ ఇచ్చారు. అలాంటి ఈటల రాజేందర్ 2023 ఎన్నికల్లో అనూహ్యంగా ఓటమి పాలయ్యారు. ఈసారి ఆయన కేసీఆర్‌ను కూడా ఢీ కొట్టారు. గజ్వేల్‌లో కేసీఆర్‌పై పోటీ చేశారు. హుజూరాబాద్‌లో కూడా పోటీకి దిగారు. ఇక్కడ ఆయనపై మాజీ కాంగ్రెస్ నేత పాడి కౌశిక్ రెడ్డి పోటీ చేశారు. ఈయన హుజూరాబాద్ ఉపఎన్నికల వేళ బీఆర్ఎస్‌లో చేరారు. దీంతో అక్కడ కాంగ్రెస్ డిపాజిట్లు కూడా రాలేదు. తర్వాత బీఆర్ఎస్‌లో ఆయన ఎమ్మెల్సీ అయ్యారు. ఇప్పుడు ఈటల రాజేందర్ ను ఢీ కొట్టారు. విజయం సాధించారు. ప్రచారం సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. తాను ఈసారి విజయం సాధించకపోయే ఆత్మహత్య చేసుకుంటానని చెప్పుకొచ్చారు. మూడో తేదీ తర్వాత గెలిస్తే విజయయాత్రలో పాల్గొంటానని... లేకుంటే తన శవయాత్రకు అంతా రావాలంటూ ఎమోషనల్‌గా ప్రచారం చేశారు. ఇదే ఆయన విజయానికి ఈటలకు ఓటమికి కారణమని స్థానికులు అంటున్నారు.

తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనూహ్య ఫలితాలు వచ్చాయి. పార్టీకి పెద్ద అసెట్ అనుకున్న వారంతా ఓటమి పాలయ్యారు. గెలుస్తారో లేదో అనే అనుమానం ఉన్న వాళ్లు గెలుపొందారు. ఈ ఎన్నికల్లో కమల దళానికి 8 స్థానాలు ప్రజలకు కట్టబెట్టిన కీలకమైన నేతలు ఓడిపోవడం మాత్రం మింగుడుపడని అంశం. బండి సంజయ్ పార్టీకి జవసత్వాలు తీసుకొచ్చి నేత. పార్టీ అధ్యక్షుడిగా ఉన్న టైంలో పార్టీని స్పీడ్‌గా వృద్ధిలోకి తీసుకొచ్చారు. వివాదాస్పద కామెంట్స్‌తో ఎప్పుడూ వార్తల్లో ఉండే బండి... బీఆర్ఎస్‌కు తామే ప్రత్యామ్నాయం అనే పరిస్థితి వచ్చింది. అయితే అనూహ్యంగా ఆయన్ని అధ్యక్షుడిగా తప్పించి కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించడంతో పార్టీ డీలా పడిపోయింది. కేంద్ర కమిటీలో బండి తీసుకున్నారు. సీఎంగా బీసీ నేతలను నియమిస్తామన్న బీజేపీ అగ్రనాయకుల నిర్ణయించారు. ఆ టైంలో బండిని సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తారన్న ప్రచారం జరిగింది. అలాంటి వ్యక్తి ఓడిపోవడం పార్టీకి చాలా మైనస్‌గానే చెప్పవచ్చు. బండి సంజయ్ మంత్రి గంగుల కమలాకర్‌పై పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఆయనకు ఓటమి తప్పలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత తనకు లాభిస్తుందని ఆయన భావించారు. కానీ అది వర్కౌట్ కాలేదని స్పష్టం అవుతుంది. ఈసారి కూడా అసెంబ్లీలో అధ్యక్షా అందామని అనుకున్న బండి సంజయ్ ఆశలు అడియాశలుగానే మిగిలిపోయాయి. ముచ్చటగా మూడోసారి ఓటమిపాలయ్యారు.2020 ఉపఎన్నికల వరకు రఘునందన్ రావు అంటే అతి కొద్ది మందికి మాత్రమే తెలిసు. కానీ ఉపఎన్నికల్లో విజయంతో ఒక్కసారిగా హీరో అయిపోయారు. దుబ్బాకలో సోలిపేట రామలింగారెడ్డి మరణంతో అక్కడ ఉపఎన్నికలు అనివార్యమయ్యాయి. దీంతో బీజేపీ తరపున రఘునందన్‌రావు పోటీ చేశారు. బీఆర్ఎస్ తరపున రామలింగారెడ్డి భార్య సుజాతకు అవకాశం దక్కింది. ఆమెను రఘునందన్‌రావు 1079 ఓట్ల తేడాతో ఓడిరచడం అప్పట్లో సంచలనంగా మారింది. అధికార పార్టీకి పెద్ద దెబ్బగా భావించారు.

## జూపల్లి గెలుపుకోసం పనిచేసిన వెన్న చర్ల
# గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు

**ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్.**

తెలంగాణ వీణ, నాగర్ కర్నూల్ : వెన్న చర్ల గ్రామ ప్రజలు జూపల్లి కృష్ణారావు గెలుపు కోసం.గ్రామ ప్రజలందరూ.పని చేసినందుకు ధన్యవాదములు గ్రామపంచాయతీ నుండి వెన్న చర్ల గ్రామ బస్టాండ్ వరకు భారీ ర్యాలీగా బయలుదేరి అక్కడ సభను ఉద్దేశించి.ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ.గ్రామంలో ప్రజల, కష్ట సుఖాలు, ఎవరికి ఏ ఆపద వచ్చినా ఎలాంటి సమయంలోనైనా అందరి కోసం పనిచేయడం జరిగింది.అలాగే గ్రామ అభివృద్ధి కోసం మాజీ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు మా మీద నమ్మకంతో..... మన గ్రామ అభివృద్ధి కోసం కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించారు.గ్రామ అభివృద్ధి కోసం ఎంతో తోడ్పడ్డారు.అని అన్నారు.వెన్న చర్ల గ్రామంలో డబల్ సిసి రోడ్డు, గ్రామపంచాయతీ బిల్డింగు బీసీ వెల్ఫేర్ హాస్టల్ బిల్డింగ్, వెటర్నరీ బిల్డింగు , గ్రంథాలయం బిల్డింగు మీసేవ బిల్డింగు ఆర్టిసి బస్టాండ్ బిల్డింగు రైతు వేదిక, స్కూల్ బిల్డింగులు, మంచినీటి సమస్య కోసం బాధపడుతున్నటువంటి మన గ్రామ ప్రజల కోసం.దాదాపుగా మన గ్రామంలో మహిళలు దారి పొడవునా కిలోమీటర్ నుంచి రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి మంచినీటి కోసం వెళ్లి బారులు తీరి.వాటర్ ట్యాంకీలతో వాటర్ తెచ్చుకొని తాగుతున్న రోజుల్లో.మేము కష్టపడి దాదాపుగా Iఆరు బోర్లు వేసి మన గ్రామానికి మంచినీటి సమస్య తీర్చాము. ఏ రాష్ట్రంలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా,ఎంత దూరమైనా వెళ్లి.అందరి బాగు కోసం పనిచేసేటటువంటి మమ్మల్ని విశ్వసించకపోవడం మాకు చాలా బాధనిపించింది అని తెలిపారు. మమ్మల్ని అన్ని గ్రామాల.నాయకులు.నమ్మి.మన నాయకత్వాన్ని బలపరుస్తుంటే మన గ్రామంలో బలహీనపరచడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. ఇలాంటి విషయం ఎప్పుడూ కూడా మళ్ళీ పునరావృతం కావద్దని.అలాగే ఎవరు ఓటు వేసినా.ఓటు వేయకపోయినా అందరూ నా వాళ్ళే అనే.సద్భావన గుణంతో నడుచుకుంటామని తెలియజేసారు. గ్రామ ప్రజలు ఇప్పటినుంచి అయినా.మా మీద ఖచ్చితంగా నమ్మకం ఉంచి.మీరు తీసుకున్న నిర్ణయాన్ని మేము కూడా విశ్వసిస్తాము. కావున రాబోయే రోజుల్లో మన గ్రామానికి ఇంకా అభివృద్ధి వైపు నడిపిస్తాం,కావున మా నాయకత్వం మీద ఖచ్చితంగా నమ్మకం ఉంచాలని... అలాగే గ్రామ ప్రజలందరి అభివృద్ధికి కృషి చేస్తాము విజ్ఞప్తి చేశారు...ఈ కార్యక్రమం లో Iగ్రామ సర్పంచ్ డి.రాధ బాలస్వామి, ఎంపీటీసీ డి. రవికుమార్, మాజీ డిప్యూటీ సర్పంచ్ జి. పర్వతాలు,గ్రామ కోఆప్షన్ మెంబెర్ జమ్ముల శ్రీధర్ రెడ్డి, వార్డ్ మెంబెర్ బై రాముడు, గ్రామ పెద్దలు, గ్రామ మహిళలు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



Published and printed by Vulloju Srinivas on behalf of sri veena Publications Printed at Telangana Veena Flat No: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Re-sponsible for Selection of News Under the PRB Act) Phone Number: 040 3566 8720, RNI Reg No. TELTEL/12280 Reproduction in whole or in part without written